శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౭	చెన్నపురి విళంబి సంవత్సర జ్యేష్ఠ మాసము	సంచిక 12

కృతివిమర్శనము

మహిళాకళాబోధిని -- నూఱుపద్యములుగల యీచిన్నపుస్తకము స్త్రీల యుపయోగార్థముగా గోదావరిమండలములోని కాకినాడ పురనివాసినియగు శ్రీమతి పులుగుర్త నరసమాంబచే రచియింపఁబడినది ఇందలి కవిత్వము మృదువుగాను మధురముగాను సుబోధముగాను నిర్దుష్టముగాను ఉన్నవి స్త్రీలిట్లు కవిత్వము చెప్పఁగలుగుట శ్లాఘాపాత్రమగుటకు సందేహములేదు బాలికలు దీనిం దెప్పించుకొని చదివి యానందింతురని నమ్ముచున్నాము దీనివెల నాలుగణాలు వలయువారు కాకినాడలోఁజేరిన జగన్నాథపురమునకు బ్రహ్మశ్రీ పులుగుర్త - వేంకటరత్నముగారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును ఈమె కవిత్వరీతి తెలియుటకయి మహిళాకళాబోధినిలోని పద్యమొక్కటి యిందుదాహరింపఁబడుచున్నది —

ఉ॥ పూనికతోడ నింటఁగల బోటులపైఁ బడఁద్రోయకుండ నా
మేనును వంచి యెల్లరును మెచ్చఁగ తీర్చి గృహకృత్యముల్ తగన్
బూని సుకీర్తిసౌఖ్యములఁ బొందెదనంచుఁ దలంపనీని య
జ్ఞానదివాంధరాజమును జాటున నుంచెడి వెల్గు విద్యగా!

పూజావిధానము&c — నలువదియాఱు పుటలుగల యీకీర్తనలపుస్తకము శ్రీమతి గుండు - అచ్చమాంబచే రచియింపఁబడి, ఆమె మేనమామయు విశాఖపట్టణమండలపు రిజిస్ట్రారునునగు బ్రహ్మశ్రీ గుండు- వాసుదేవశాస్త్రిగారిచేఁ బ్రచురింపఁబడినది ఇందలి పాటలు స్త్రీల కుపయుక్తములయి మనోహరముగానున్నవి ఇప్పుడిట్లు స్త్రీలు పలు

వురు విద్యావతులై కావ్యములు చేయుచుండుట దేశముయొక్క యభివృద్ధికి సూచకముగా నున్నది ఈపుస్తకము వెల రు ౦-౨-౬ లు ఈమెకవనరీతిని దేటపఱుచుటకయి పుస్తకపీఠికలోని పద్యములలో నొకదాని నిందుఁ గ్రిందఁ బొందుపఱుచుచున్నాము —

చ ఎవని మదిందలంప నుతియింప భజింప నమస్కరింప సం
శ్రవణ మొనర్ప లోకము కరం బతికల్మషరాశిఁ బాయు న
ద్ధవుఁ డసమానకీర్తి సతతస్తుత వైభవమూర్తి ధీరభ
క్తవరమనోనువర్తి నిరతమ్మునఁగూర్చెడు మా కభీష్టముల్

తపతీ సంవరణోపాఖ్యానము — అద్దంకి గంగాధరకవిచే రచియింపఁబడిన యీ మూడాశ్వాసముల ప్రబంధము కాకినాడపురమునందలి శ్రీ సుజనరంజనీ ముద్రాక్షర శాలయందు ముద్రింపఁబడి ప్రకటింపఁబడినది ఇది మున్నూఱు సంవత్సరముల క్రిందట రచియింపఁబడి గోలకొండ నవాబగు ఇభరాము (ఇబ్రహీమ్) పాదుషా కంకితము చేయఁ బడినది సుజనరంజనీ ముద్రాక్షరశాలాధికారులచే ముద్రింపఁబడిన యాంధ్రకావ్య ములలో నిది యైదవది అముద్రితములైన గ్రంథములను బ్రకటించి యాంధ్ర ప్రపంచ మునకు నీ రుపకారము చేయుచున్నారు వీ రింకను గొన్ని తెలుఁగు కావ్యములను ముద్రింపించుచున్నారు ఈతపతీ సంవరణోపాఖ్యానము తెనుఁగునందు మృదుమధుర శైలిని రచియింపఁబడినపద్య కావ్యములలో నొకటి దీని వెల రు ౦-౧౦-౦ లు కావల సినవారు గోదావరీమండలములోని కాకినాడపురమున స్థాపింపఁబడియున్న శ్రీ సుజన రంజనీ ముద్రాక్షరశాలాధిపతిగారికి వ్రాసి పుస్తకమును దెప్పించుకోవచ్చును శైలి తెలియుటకయి యీపుస్తకములోని రెండుపద్యముల నిందుదాహరించుచున్నాము

శా ఆసంపన్నవతంసుఁ డావినయశౌర్యౌదార్యధౌరేయుఁ డా
రాసింగం బొకయంత మెచ్చఁడుమదిన్ రంభోర్వశీముఖ్యభా
మాసౌభాగ్యము నట్టి రాకొమరుఁ డస్మద్వాక్యవిస్మేయుఁడై
నీ సౌభాగ్యము విన్నయంత మదనాంధీభూతుఁడయ్యెన్ వెసన్ - ఆ ౩

ఉ అప్పుడు మానివాక్యములు కన్గొలయు సంతసమంది స్వార్థముం
జెప్పక తీఱ దేమనుచుఁ జెప్పుదు నీతనికంచు రాజు తాఁ
జెప్పెను గొంతసిగ్గుపడి చెప్పక చెప్పిన భావమేర్పడన్
గప్పినరాగవృత్తిఁ గడకన్నులకెంపెసఁగింప నిట్లనున్ - ఆ ౫

వేంకటేశ్వరాంధ్రము— ఇది ప్రబంధరాజ వేంకటేశ్వరవిజయవిలాస మనెడి ప్రబంధమును రచియించిన గణపవరపు వేంకటకవిచేఁ జేయఁబడిన నూటయిరువది తొమ్మిది సీసపద్యములుగల యచ్చతెలుఁగునిఘంటువు ఇదియుఁ గాకినాడపురములోని

రెండ—మీ రేయేతీర్థములు తిరిగినారు మిమ్మెక్కడనో చూచినట్టున్నది

మొద—నేనుప్రయాగ, కాశి, గయ, వెళ్ళినాను నన్ను నీవందుఁజూచితివా?

రెండ—అయ్యా యీ దినములలో బైరాగులకు సన్యాసులకు దేశసంచారము గష్టముగనున్నది

ొద—అవును ఈదేశమున మిక్కిలి కష్టము జస్వంతరావు బయలుదేరి నిఁబిలిచి గండాభిల్లును నీవెఱుఁగుదువాయని యడుగుచుండును అందుచే కుఁ దెలియకపోయినను వానినుండి తప్పించుకొనుటకు నేదియో యబ ్రచుందురు.

—నన్నావిషయమై యాతఁడడిగినాఁడు నేనేమియుఁ జెప్పలేదుకాని దేశము తిరిగినారు మీరెక్కడనైన గండాభిల్లును జూచియుందురు నిజాడ గొంచెము నాకుఁ దెలుపఁగలరా

ొద—నాకు గండాభిల్లుకనఁబడలేదు అతనివిషయమై వేరేప్రయత్నించుట ంహూనగర సమీపముననున్న ఋషినిబట్టుకొన్నచో నన్నియుం దెలియును గండాభిల్లును నొక్కటి భిల్లులకాలోచన మతఁడేచెప్పి వారినింతదూరము ు.

డ—అవును ఋషియే వారిపక్షముగాకున్న పక్షమున నిష్కారణముగ మొదట న గండాభిల్లు వాని కుటీరమునుండి యెట్లుపారిపోవును? ఆఋషినిఁ బట్టుకొని ిరిదీయింపఁ బ్రయత్నింతిము కాని గండా యెట్లుపారిపోయెనో చెప్పఁగలవా

మొద—అయ్యా నాకెందుకు గొడలకుఁ జెవులుండును ఈ సంగతులుపైని ్కో నేదియు నెఱుఁగని మనలనుబట్టి యహల్యభాయియు జస్వంతరావు బాధపెట్టుదురు మనమాసంగతులు చెప్పకొనవద్దు రాజుతోఁబని పాముతోఁ ంటము

రెండ—ఆమాట నిజమేకాని యీ సంగతులు నే నెవరికిం జెప్పను ఊరూరు తిరుగు సన్యాసులము మనకిట్టివెందుకు! వినవలెనని కోర్కెచే నడిగితి నీకిష్టమైనచో జస్వంతరావును నే నెఱుఁగుదును గనుక వానితోఁజెప్పి ఋషిని శిక్షించునట్లు చేసె ఇష్టములేనిచో నదియుమానెదను

మొద—దుర్మార్గుఁడైన యాఋషిని శిక్షించుట నాకిష్టమే మన రాణీవిషయమై మనము పనిఁజేసి దొంగలనప్పగింపక పోయినయెడల మనబ్రతుకెందుకు ఆమె సదా వృత్తులిచ్చి మనలను రక్షించుట యెందుకు ఆఋషి సంగతి ప్రయాగలో నొకనాఁడు తులసీదాసు మఠములో నొకగోసాయి చెప్పఁగావిన్నాను అది చెప్పెదను విను వాఁడుఋషికాఁడు మాడవపానిపట్టు యుద్ధమునవీఁడుమహారాష్ట్రులలోనుండి సగము

యుద్ధమైన తరువాత తురకల పక్షమునకుఁ దిరిగిపోయినాఁడు తరువాత తురకలు గెల్చియు వీని నిరాకరించుటచే మఱల పేష్వారాజ్యమునకు నరిగినచోఁ దననుచంపుదురని యీ హెూల్కారు రాజ్యమునను న్నాఁడు వీనిపేరు మురారిపంతు. మిక్కిలి వృద్ధుఁడనని చెప్పుకొనును గాని యంతవయస్సులేదు తానెఱుఁగుదునన్న విషయముల నెఱుఁగఁడు వయస్సునుబట్టి వీనియందు గౌరవముగల్గి మాటలనుబట్టి భక్తిగల్గి జ్ఞాగతానాగత వర్తమానవేదియని యనుకొని వానితో సర్వకార్యములలో సల్పుచు మోసపోవుచువచ్చిరి రాధాకాంతరావు మొదలగు బుద్ధిమంతులు మోసపోయిరి వాఁడు భిల్లులకు సాయమై, దేశములను దోపించినాఁడు లేరని దిక్కులేని వాఁడనని వాఁడు చెప్పుకొనునే కాని కొంకణదేశములో నున్నారు భిల్లులతో స్నేహముచేసి వారిచే నూళ్ళుదోపించి యాసొమ్ము బిడ్డ

రెండ—ఆహాహా! యెట్టి చిత్రమునేఁడు విన్నామండి మీరు రాణీ గదా కాని గండాభిల్లెట్లుపారిపోయినాడోఁ దెలియఁజెప్పినారు కారు

మొద—అహా! అరేమఱచిపోయినాను నాఁడుఋషికుటీరముచేరి దత్త నక్కడవిడిచి యెక్కడికో యరుగ ఋషియొకగొల్లనిచే దాపుననున్న క్షీ మానమంపి ముప్పురనురప్పించి గండాభిలునుఁ దోడుకొనిపొమ్మనెను వా గాచు బంట్రౌతునుజంపి గండాను వదలించుకొని పోవుచుండ ఋషి తనమీ కనుమానములేకుండఁ దన్నుఁగూడ కాలుసేతులు కట్టుమనికోరి తన యిష్టప్రబంధింపఁబడెను అంతటియుక్తి చేయఁబట్టి వాని దొంగతనమును రాణియు దత్త బట్టుకొనలేరైరి

ఈ పలుకులు విని రెండవయోగి యెందుచేతనో మితములేని యా, దుచు మీరు సాక్షాత్తువిశ్వేశ్వరులు రాణి మీయెడల మిగులఁ గృతజ్ఞతగ సుమీ యని పలుక నాతండు ,,మీరు ఋషిని పట్టుకొనవచ్చును కాని యీ సంఘమున నా పేరు చెప్పఁబోకుఁడీ నానిష్ఠలు తపములు చెఱుపుకొని నేను సాక్ష్యములకుఁ దిరుగనేర' నని పలికి యప్పటికి రాత్రి యతిక్రమించుటచే గుఱ్ఱుపట్టి గాఢముగా నిద్రపోయెను రెండవయోగికి నిద్రరానందున రామస్మరణముఁ జేసికొనుచు మేలుకొని యుండి మొదటివాఁడు నిద్రించినవెనుక వానిదగ్గఱగనరిగి మొగముపై మొగముపెట్టి చక్కగవానిఁ బరీక్షించి తలయూచి యనంతరమున దూరముననున్న వానిసంచి దగ్గఱగఁదీసి యది దన చంకనదగిలించుకొని చప్పుడుగాకుండ మెల్లమెల్లగఁ దలుపులుదీసికొని మఠము దాటి చనెను తరువాత నాతఁడా సంచిలోనున్న వస్తువులనెల్ల వెలికిఁ దీసి యందొక ముద్దుటుంగరమును మిగుల విలువగల రతనమమర్పఁబడినదానినిఁ గని సంతసించి ,,యుంగరమా నీవు విడిగానుండి నా హృదయము దహించుచున్నావా

ఆమె యెందరిగినది" యని కన్నులనద్దుకొని ముద్దుపెట్టుకొని దానిని మూటకట్టుకొని దన యిచ్చవచ్చిన త్రోవనరిగెను. ఇంతలో మొదటి బైరాగి మఱికొంత గాఢముగ నిద్రించి ‚‚ఓ జస్వంతరావు రాకురాకు" మని పలవరించి మరల నిద్రించెను అనంతర మున సరిగ నొక జామగువరకు నిరువదుగురు దృఢదేహులగు భటులతో జస్వంత రావు జయదేవమరము దగ్గరకువచ్చి నిద్రించుచున్న యా బైరాగినిలేపి ‚‚స్వామీ మిమ్ముఁ దోడుకొని రమ్మని రాణి సెలవయినది మీరు భిల్లులసంగతియు ముఖ్యముగ గండా భిల్లుసంగతియు నెఱుఁగుదురని వారికిం దెలిసినది అందుచే నీలాలకిలో నెక్కి మీరు రాణిగారివద్దకు దయచేసి ఋషివిషయమై భిల్లులవిషయమై సాక్ష్యమియ్యవలయును రండి" యని పలికెను బైరాగి యామాటల కాశ్చర్యమునొంది యాశ్చర్యమువదలి తన్నుభయము దృఢముగా నావేశించుటచే నివ్వెఱపడి తడఁబాటుతో ‚‚నే నెఱుఁగను. నేను సాక్ష్యమునీయఁజాల, నా జపము విఘ్నమొందును నన్నువిడువు" మని వేడు కొనెను కాని జస్వంతరావు తానుపట్టినపట్టువదలక ‚‚మీమూలమున రాజ్యమునకు మహోపకారము జరుగును దయచేయుండి" యని వానిని లాలకలో నెక్కించి తిన్నగా నిందూరు నగరమునకుఁ గొనిపోయెను.

ఇరువదియైదవ ప్రకరణము.

అట్లు నింబపురపు కోట నాక్రమించుకొని రాణి గండాభిల్లు దొంకలేదను చింతదక్క తక్కిన సమస్తశత్రుసంహారమున దనచేనయినదని శ్రీకాశికావిశ్వేశ్వరునకు నమస్కరించి పూర్వ మౌరంగజీబుచే నాశనముఁ జేయఁబడిన యాదేవుని యాలయము ను దానుఁ గట్టింతునని మ్రొక్కుకొని శాయాజీతోడను వామనభట్టుతోడను ముక్త తోడను బయలుదేరి మహాసంతోషముతో నింబపురముఁబాసి తుకాజీ, శివనానా, రాధాకాంతరావు, శ్యామసుందరదత్తు, మొదలగు సేనానాయకులు పరివేష్టించియుభయ పార్శ్వములఁగొలువ నిందూరిపురికి వచ్చెను రాణిచేసిన యాదరణముచే శాయాజీరావు ధైర్యముమాని తనకామె కొన్నిజాఘీరులనైన నిచ్చునను పేరాసగల్గి నడుమనడుమ నేమిచేయునోయని సందేహముతోఁ దానుచేసిన పొరబాటునకు వగచుచు రాణితో నరుదెంచెను రాణివచ్చునప్పటికి జస్వంతరావు యోగి నొక మందిరమునసుంచి తానెన్నం డును వానిఁబాయక సకలోపచారములు స్వయముగఁ జేయుచు నతిగౌరవమున నాద రించి నగరమందంతటఁ బచ్చనిపందిళ్లువేయించి తోరణములుకట్టించి యనంటి బోదెలు నాటించి కలయంపులుచల్లించి ముగ్గులుపెట్టించి శృంగారించి తనసేనతో నామె నెదుర్కొని యామెచే గౌరవింపఁబడి యామెను నగరప్రవేశము చేయించి యామెసెలవు

ప్రకారముగ వామనభట్టును శాయాజీమహారాజును కారాగృహ ప్రవేశము చేయించెను. అప్పటికిఁ దనకాశలు చచ్చినవనుకొని శాయాజీ తానును చచ్చినట్లే యెంచుకొని చెరసాలలోఁ గంటికి నేలకు నేకధారగా నాడుదానికంటె పసివానికంటె నన్యాయముగ రోదనముసేయఁ దొడఁగెను సీత యెందునుఁ దనకగపడ దయ్యెనని ముక్తబెంగఁ గొని నింబపురి కరిగిన దాది చిక్కు మఱల నలఁతగనున్నందున రాణి సీతవిషయమై మరలఁ బ్రయత్నముచేయ నిశ్చయించి తన సరదారులతో నామెను వెదకుమనెను ఆరాత్రికి మురళీధరదాసును నానందబాయియుఁ దనవెంటరా సోదరసమేతయయి సీత రాధాకాంతుని యింటికివచ్చిచేరెను రాధాకాంతరావామె నాదరించి రోహిణిబాయికం జూప నామెయు సగౌరవముగ లోనికిఁదోడ్కొనిపోయి యామెకు నానందకు భోజనమిడెను మధ్యాహ్నమామెయు రోహిణియు నానందయు రాణిదర్శనమున కరుగ రాణియు ముక్తయు సీతరాకవిని దిగ్గునలేచి యెదురుగవచ్చిరి అందుముక్త వీధిగుమ్మము వరకువచ్చి కమలంగని కౌఁగిలించుకొని "యేమేనీవింతకాలము నన్ను వదలి యెట్లుంటివె? అయ్యో నాకు నిజముగ నోటికన్నముపోలేదేసీతా ఈవేళనే నెంత యదృష్టవంతురాలనో సుమీ రావే, మాయమ్మ నీకైవేగిరపడుచున్నది" యని వారలనందఱ నంతిపురికిఁ దోడ్కొనిపోవ రాణి వారిమువ్వుర సగౌరవముగఁ గూర్చుండఁబెట్టి కమలంగని "యింతకాలము నీవెట్లుంటివి భిల్లులు పాపము నిన్ను బ్రతుకనిచ్చినారా" యని యడిగి యామె భిల్లులవలన జరిగినబాధ నెల్లఁ గడు చమత్కారముగఁ దెలుపవినియెను తరువాత నా స్త్రీమండలమునకు నిట్టి సంభాషణజరిగెను

అహల్య—చేయఁదలంచిన కార్యములన్నియు నైనవి. జస్వంతరావులోఁబడినాఁడు రాజపుత్రులు పరాజితులైరి దౌలతరావువారిచే నిహతుఁడయ్యె దురాత్ముఁడగు గోమాజీ పలాయనుఁడయ్యె భిల్లులు నిర్మూలింపఁబడిరి సీతదొరకినది శాయాజీకూడ చేతఁజిక్కెను

ముక్త—ఇన్నిటిలో సీతదొరకుట ముఖ్యముగాదా అమ్మా

అహల్య—కాని గండాభిల్లు చిక్కలేదు ఎప్పటికైన దొరకకపోఁడు అన్నిటి కంటె నాకెక్కువబాధ యొక్కటియున్నది నేను కమలను రక్షింపలేనైతినను విచారము హృదయశల్యమైయున్నది

రోహిణి—అమ్మా! ఆవిచారము తమకెందుకు? "ఈసీతయే కమల దౌలతరావుచే నీమె బాధింపఁబడునని మావారు సీతయను పేరుపెట్టి దాసిగ మీకొప్పగించిరి

అహల్య—ఆమె చావలేదా? ఈమెయే ఆమెయా? ఇది మాయగానున్నదే శవమునుగూడ దహనముచేసినారని చెప్పినారే

రోహిణి—అమ్మా! ఆదినముననే మఱియొక స్త్రీ మఱఁదులతో వివాదమాడి నల్లమందు చెట్లతోటలో నూతిలోఁబడి మృతినొందినదఁట ఆమెతండ్రి మొదలగువారామె

బలవన్మరణముచేఁ దమకు మాటవచ్చుననియుఁ దన యల్లునకు మాటవచ్చుననియు నోత్తక యూఱకుండుటచే నాశవము కమలశవమేయని పౌరులు భావించినారు ఇట్లు మావారు చెప్పినారు

అహ—ఆలాగున నా ఇదిమఱియు వింతగనున్నది పాపము విధవయయిన నీమొగము నాఁడుచూచుటకు బదులు నేఁ డెచూచి పరామర్శచేయవలసి వచ్చినదిగదా కమలా! నీవింతకాలము నాయొద్దనున్నను నేనెఱుఁగనైతిని

ఆనంద—అమ్మా నామనవిఁ జేకొనవలె ఈమె విధవకాదు అవివాహితయగుకన్యక

అహ—(కోపముతో) ఈయబద్ధములను గట్టిపెట్టి నిజమును బల్కుఁడు

రోహి—అమ్మా. ఆగ్రహింపక యావిషయమై యామెనడుగుట మంచిది

ముక్త—కమలా సత్వరముగ నీచమత్కారవచనములతో నద్భుతమగు నీచరిత్రముఁ జెప్పి చాలకాలమునుండి త్రుప్పుపట్టిన మాచెవులకు విందుసెయుము

అహ—కమలా! నీచరిత్ర మామూలాగ్రముగ నెఱింగింపు

కమల—తల్లీ నాచరిత్రము నాలకించి న్యాయమయినరీతి నన్నాదరింపఁగోరెద శ్రీమాధవరావుగారి పాలనమునందున్న పునహానగరము మాకాపురము కులమున నున్నతుఁడై సంపదలలోనిఱుపేదయగు నీశ్వరచంద్రునికొమార్తెను మాతండ్రిగారిమరణానంతరమున మాతల్లి ధనాశకులోఁగి హరిహర పాండ్యాజీయను బ్రాహ్మణాధముని ప్రేరణచే నన్ను వృద్ధుఁడగు రాణోజీ పల్కారున కీయఁదలంచినది నేనెన్నిసారులు వివాహమున కనిష్టత సూచించినను మావారు నామాటలు సరకుఁగొనక పోవుటచే రెండు మూఁడుసారులు రాత్రివేళ నేనొంటరిగ భవానీ మాత యాలయమున కరిగి నాకా వివాహము దప్పింపుమని యామెను వేడుకొంటి దేవి యప్పటికేమియుఁ బ్రత్యుపకారము నాకుఁ జేయనందున మాతల్లి యాత్మలాభముం జూచుకొని కొంత ద్రవ్యము పల్కారువద్దనుండి గ్రహించి పెండ్లి నిశ్చయించి తానుపునహాలో వివాహము జరుపు శక్తి గలది కానందున నిందూరు నగరమునకు నన్నుఁదీసికొనిపోయి పెండ్లికాడుమని నన్ను వాని కప్పగించెను అతఁడు నన్ను పెండ్లియాడ వలెనని బయలుదేఱుటయు మార్గమధ్యమున వృషభముచే మడియుటయు మీరెఱుఁగుదురు తల్లిమాట కెదురు చెప్పఁ దలంచుకొనక యామె యాజ్ఞ నెరవేర్ప నాసౌఖ్యమునైన మానఁ దలఁచుకొంటిని గనుక నామె యిష్టప్రకారము నేను పల్కారును బెండ్లియాడుటకు నిష్టము లేక యిష్టపడి వాని వెంటవచ్చితిని కాని వివాహమాడకముందె యాతఁడు మృతినొందినాఁడుగాన నేను కన్యను

అహ—ఏమి దైవయోగము నీమాటలయందు నాకపనమ్మకము గల్గుచున్నది నిన్నాతఁడు పెండ్లియాడకపోయిన పక్షమున నీనట్టు లెవ్వరితోడను నేలచెప్పవైతివి

పోనీ, వైధవ్యమేల యనుభవించితివి

కమల—ఆమాటకుత్తర మానందభాయి చెప్పవలయును

ఆనంద—అమ్మా! అందుల కుత్తరము నేను జెప్పెదను ఈమెయు గాయము దగిలిన రాణోజీయు మాయింటికివచ్చిన నాటిరాత్రి తన యవస్థయంతయు నాకుఁ జెప్పి యీమె దనబ్రతుకు తెరువునుగూర్చి నన్నడుగ నేనిట్లు చెప్పితిని ‘‘రాణోజీ బ్రతికినచో సరే నీవాతనిం బెండ్లియాడుట కర్తవ్యమే అతఁడు పోయినచో నీవు దురాత్ముఁడైన దౌలతరావు నింటనుందువు గనుక వివాహము కాని కన్యకనని చెప్పవద్దు కన్యవన్నచో నీవంటిదాని నతఁడు పెండ్లియాడక పోవఁడు ఇదివరకు రాణోజీ యందఱితోడను తన భార్యవని చెప్పుచున్నాఁడుగనుక జనుల నాయభిప్రాయము లోనే యుంచుటమంచిది లోకులు నిన్ను విధవ యనుకొందురు కాఁబట్టి దౌలత రాయని దౌర్జన్యమును వారు వారించి నీపక్షమున నుందురు కన్నెయని చెప్పినచో నిన్నతనికిఁ గట్టిపెట్టకమానరు అందుచేతఁ గొంతకాలము దౌలతరాయనియిల్లు విడుచు వఱకు భర్తృహీనవలె నటించుము’ అని యుపాయముఁ జెప్పితిని దానినింబట్టి యీమె వర్తించియుండును.

ఆమాటలువిని యహల్యయు ముక్తయుఁబొందిన యాశ్చర్యము వారి మనస్సు లెఱుఁగవలయును తత్కథాశ్రవణముఁ జేసిన వారెఱుఁగవలయును ఎట్టి సారములేని పొడిమాటలనైన రసవంతముగఁ జెప్పనేర్పుఁ గల కమలాభాయిస్వారస్యములతోఁ గూడిన స్వచరిత్రము నద్భుతముగ విన్నవించఁ దగిన సాక్ష్యముండుటచే నహల్య నమ్మి యానిరుపమాన లావణ్య రాశి విధవకానందుల కమితానందమొంది ‘‘నీకు మాముక్తకు నింక వివాహములు చేయుట యావశ్యకమే నీమనోహరు నేనెఱుంగుదు మిగుల శ్రమఁ జెంది యేసుందరాకారుని ప్రాణములు నీవుచాతోఁ జెప్పి రక్షించితివో యాశ్యామ సుందరుఁడని నేఁదలంచెద’’ నని యానందను జూచి ‘‘ నీతమ్మున కీమెనిచ్చి వివాహము సేయుట నికిష్టమేనా! రోహిణీబాయీ నీవు కుమారునివలెఁ బెంచుకొనుచున్న మీ దత్తునకీమె యనురూపయగు నిల్లాలుకద’ యని యడుగ వారిరువురుఁ దమకు సమ్మత మని నొక్క చెప్పిరి. అంతట నప్పలుకులకు ముసిముసి నగవులు నగి కమల ముఖకమలము వికసింప చెంగున నొక తెరచాటున కరిగి సిగ్గునఁ దలవంచుకొని చిరకాలము క్రిందట నాటఁబడిన మనోరథ బీజము లంకురించి శరీరమం దంతట మొలకలెత్తెనో యన పులకలుపొడసూప మనోనేత్రముఁ దెఱచి భువనసుందరుండగు శ్రీశ్యామసుందర సుందరముఖారవిందము నానందమున ధ్యానించిచూచుచు నానంద మహాంబుధి నోలలాడఁ దొడఁగెను అంతట వారికందఱకు సెలవిచ్చి ముక్తాభాయి కోరిక ప్రకారము కమలను మందిరమున నుండఁ బంచి రాణి జస్వంతరావును బిలువనంప నతఁడూర

లేఁడని చెప్పిరి మధ్యాహ్నము బైరాగిదగ్గఱ శ్యామసుందరునిఁ గాపుంచి జస్వంత రావు తురంగము నెక్కి తగు పరివారముతో ఋషి కుటీరముఁ బ్రాపించెను రాత్రి జాముగువఱకు ఋషిని వెంటఁబెట్టుకొని రాకయే తానొక్కఁడు వచ్చి రాణి దర్శనముఁ జేసి భిల్లులవిషయమయి యెఱిఁగిన బైరాగివచ్చియుండుటఁ దెలిపి విచారణ సేయుమని యడుగ మఱునాఁ డుదయమునఁ జేయవచ్చునని వారినంపి రాణి నిద్రించెను భిల్లుల బాధయడఁగి రాజ్యమున సౌఖ్యోదయమైన యట్లు చీకటి బాధయడఁగ సూర్యోదయ ము కాఁగానే రాణి కార్యములు దీర్చి బైరాగిని వెంటఁ బెట్టుకొనిరమ్మని జస్వంతగావు నకు వర్తమాన మంపెను బైరాగిని సగౌరవముగఁ దీసికొనివచ్చి రాణియెదుట నొక పీఠముపైఁ గూరుచుండఁబెట్టి జస్వంతరా విట్లనియెను ,,ఓయీ నీకీరతనపు ముద్దుటుం గర మెక్కడిది స్వామీ'' అన తెల్లఁబోయి బైరాగి ప్రత్యుత్తరమేమి యీయవలయు నని యోచించుకొనుచు దిక్కులు చూచుచుండ రాణి యాయుంగరమందుకొని చూచి ,,యిది మాముక్తాభాయిది నాఁడు భిల్లులు దోచుకొన్నప్పుడు పోయినది ఈ బైరా గియు భిల్లులలోని వాఁడాయేమి' యని యడిగెను ఆపలుకులు విని జస్వంతరావు ,,శాయాజీని రప్పించినచో దీని విషయమై తేలును అట్లు చేయుఁడీ' యన శ్రీకుమార మహారాజుగారిని రాణి చెరనుండి రావించెను రాజభటులు శాయాజీని నిలువఁబెట్టిన తరువాత జస్వంతరావు వానినిజూచి బైరాగినిజూపి ,,ఈతఁడెవ్వర ని యడిగెను శాయాజీ రోదనధ్వనితో ,,నీతఁడు గండాభిల్లు గాఁడా''యని పలికెను వెంటనే రాణి యాశ్చర్యమొంది యిట్లనియెను ,,అహల్యాభాయికి హృదయశల్యమును జస్వంతరావు నకుఁ జిరకాలప్రయత్నఫలమును దేశసౌఖ్య వనమునకుఁ గాఱుచిచ్చునగు దురాత్ముఁడా యీబైరాగి వేషము ధరించినవాఁడు గండాభిల్లు పేరువిన్నచో నిందూరు రాజ్యమున నున్న సుందరులకుగుండెయు లవిసెనుగద! ఈతనిమూలమున నేనును నాప్రజలును నొక్క నాఁడైనను కడుపారఁబట్టెడన్నముఁదినియెఱుఁగము, కన్నారనిద్ర నెఱుఁగము ఈతఁడు నాభాగ్యవశమునఁ జిక్కినాఁడు భిల్లులనందఱఁగూల్చుట యొకయెత్తు వీనినిగ్గూల్చుట యొకయెత్తుసుమీ నీఋణము నేనుదీర్పఁజాల గంగాధరా''యని పలుకుచుండ భటులు గండాభిల్లునకు సంకెళ్ళు వేసిరి అంతట జస్వంతరావిట్లనియెను ,,అమ్మా నేనేస్వయముగ బైరాగివేసము దాల్చి జయదేవమఠమున వీనింగలసికొని యనుమానపడి ముక్తాభాయి యొక్క యుంగరము వీని సంచిలోఁజూచి వీఁడే గండాయని పట్టుకొంటిని. ఋషినిఁ గూడఁ బట్టుకొనవలెనని నే నాకుటీరముఁజేరి వానినిఁ బట్టుకొంటిని కాని వెంటనే వాఁడు విసముదిని యక్కడనే మృతినొందినాఁడు గండాభిల్లు ఋషికుటీరములోనుండి తలదాచుకొనఁ బ్రయత్నింప నా ఋషి తనకు మాటవచ్చునని యందులకు సమ్మతింపఁ డయ్యెనట అందుచే గండాభిల్లుకోపించి బైరాగివేసముఁదాల్చిన నాతో ఋషిపై నేర

ములు చెప్పినాఁడు అందుచే నీతఁడుచిక్కె నాతఁడుచచ్చె ఇక్కడికి శత్రుశేషముగూడ నిర్మూలమైనదిగదా ఆపలుకులువిని రాణి భిల్లునకు మరణదండన విధించెను తరువాత శాయాజీనిఁగని ,,నీవు మొదట మార్జాలియగు శాయాజీవేమో యనుకొంటిని. ఆతఁడు మృతినొందినాఁడట నీ నిజనామము నీయునికి నీ నీచజన్మము నాకుఁదెలిసినవి. నీకును మరణదండన విధించినానుపో' యని యానతీయఁ దన సుందరకాయము నేలఁ గూల వాఁడుమూర్ఛిల్లి, అయ్యో బిచ్చమెత్తుకొని బ్రతుకకుండ దౌలతరావు నాకొంప దీసినాఁడు ఎనుబదియేండ్లది మాయమ్మ జీవించియున్నది చచ్చి చచ్చి నేనొక్కఁడను బ్రతికినాను క్షమింపు తల్లీయనిప్రార్థించి యాతఁడేడ్చెను కాని యామె వాని క్షమియింపదయ్యె నెమలి యీకెలఁదగుల్చుకొని నెమలినని చెప్పుకొను మాలకాకివలె శాయాజీయను పేరుఁబెట్టుకొని రాణికి సన్నిహితజ్ఞాతినని స్వల్పకాలము మహారాజభోగమనుభవించి దౌలతరావుచేతిలోని కీలుబొమ్మయై దేశక్షోభకుఁ గారణుఁడైన మహారాజుగారును మన్నెసుల్తానుగారిగు గండాభిల్లును నేకకాలముననే యురిదీయఁబడుటకుఁ జెట్లకుఁగట్టఁబడిరి పాపము దుండిరావున కెంతకష్టమువచ్చినది? దుండిరావును గండాభిల్లును నేకకాలముననే యురిదీయఁబడిరి వామనభట్టును క్షమియించి రాణి వానిని రెండుసంవత్సరములు చెఱసాలనుంచెను వికలాంగుఁడైన కృష్ణపంతునకుఁ బనిసేయనక్కఱలేకయే నెలకు నేఁబదిరూకలు జీవితమేర్పఱచెను కమలతమ్ముఁడగు బాజీరావునకు నెలకు ముప్పదిరూకలు జీవితమేర్పఱచి యొకయుద్యోగ మొసఁగెను తరువాత వెనుకటి యుద్ధములలో విశ్వాసవంతులగు వారికి బహుమానములు బిరుదులు నొసంగుచు శ్యామసుందరునకుఁ గొత్వాలుపని యొసంగెను తరువాత వివాహములుసేయ నిశ్చయించి దత్తునుఁ గమలయు సమానశాఖలోఁ జేరిన శూద్రులే యని తెలిసి శుభముహూర్తమున వారిరువురకును ముక్తకును ప్రతిజ్ఞాసముద్రమును ధైర్యమును తెప్పచే నీఁదిన జస్వంతరావునకును వివాహముచేసెను శ్యామసుందర దత్తామన్మథ సామ్రాజ్యలక్ష్మిని నాఁటికి నేఁడు కన్నుల కఱవుదీఱ వీక్షించునపుడును శరీరము శరీరముతోఁ దాకినిలుచునపుడును వానికంటె నామెయు నామెకంటె నతఁడును ననుభవించిన యానందమును మన్మథ వ్యాపార పారీణులును నిండుజవ్వనమున నుండి ప్రథమ సంయోగము గలవారును నూహించుకొందురుగాక అట్లువివాహితులై కమలాశ్యామసుందరులు మహానందముతోఁ జిరకాలము సకల సౌఖ్యములు ననుభవించిరి

సమాప్తము

మనయాంధ్ర దేశమునందు బెజవాడ కనకదుర్గ యెటులు ప్రఖ్యాతినిజెంది యున్నదో యటులె మహారాష్ట్రదేశమునందు, కోల్హాపురములోని జగదంబ బహు విఖ్యాతయైయున్నది. బైరాగిచెప్పినప్రకారము అనందరావును, అతనిభార్యయు కోల్హాపురమునకుఁజని యచ్చట జగదంబను సంవత్సరమువఱకుఁ బూజించుచుండిరఁట ఒక సంవత్సరముకాఁగానే జగదంబ యనందరావుకు స్వప్నమందుఁ గనపడి,, నీవు సంవత్సరమునుండి దృఢభక్తతోఁ జేసినసేవచే సంతుష్టురాలనైతిని ఇఁక నీవు నీగ్రామమునకు వెళ్లవచ్చును నియిచ్ఛ దీర్చుటకై నేనే నీయుదరమున జన్మించెదను' అని పలికెనఁట' అనందరావున కట్టిస్వప్నము కలిగినప్పుడే యాతని భార్యకుఁగూడ నిటువంటిస్వప్నమే కలిగెనఁట' తరువాతఁ గొద్దిదినములలోనే వారికి జగదంబయొక్క యంశమున నహల్యాభాయి పుట్టెనఁట ఇటులహల్యాభాయి దేవతాంశసంభూతయని స్థాపించుట కనేక కథలను జెప్పెదరు ఇవియన్నియు నిజముగాకున్నను వీనివలన నహల్యగారియందుఁ గల దేవతలకు శోభించు సద్గుణ సమూహములును, లోకులకునామెయందుఁగల యమిత పూజ్యభావమును వ్యక్తమగుచున్నవి

అహల్య యైదుసంవత్సరముల దైనతరువాత నామెయందు నామె తరువాతఁ జూపిన సద్గుణములయొక్క యంకురములు గనిపించఁదొడఁగెను తనతోనాడుకొనుటకువచ్చెడి యిరుగు పొరుగుపిల్లలను బహుప్రేమించుచుండెను ఆమెకుఁ దినుటకెవరైన నేపదార్థమునిచ్చినను, అందులభాగము తన స్నేహితురాండ్రకిచ్చిగాని తానుభుజింపకుండెను ఏపదార్థమునైన నీశ్వరునిగాభావించి, దానిని పూజించుట యీమెకుఁబ్రియమైనయాటలలో నొకటిగానుండెను ఇంతచిన్నవయస్సునందుఁగూడ నీమెకుసత్యముపై విశేషభక్తియుండెను ఈమెయెప్పుడును అసత్యమాడునదికాదు, ఎవరైనస్నేహితురాలు అసత్యము చెప్పినపక్షమున నహల్యాభాయి యామెతోమాటలాడుట మానివేయుచుండెను

ఆగ్రామమునం దొకచిన్న బడియుండెను. ఆబడి యిప్పటి స్కూళ్ళవంటిది గాక మన దేశములోఁ బొట్టపోసికొనుటకై కొందఱు బీదబ్రాహ్మణులు చిన్న చిన్న కుగ్రామములలో స్థాపించునట్టి బడిగానుండెను కాని పాపభీరువగునట్టియు, స్వకర్మనిష్ఠుఁడగునట్టియు, నీశ్వరభక్తి పరాయణుఁడగునట్టియు నొకబీదబ్రాహ్మణుఁడా బడిలో పంతులుగానుండెను ఈయనకుఁ బిల్లలవలనమావాస్యకు పూర్ణిమకు డబ్బులుతప్ప మరేమియు దొరకుట లేకపోయినను, పేష్వాగారి సంస్థానమునుండి నెలకైదురూపాయిలు దొరకుచుండెనఁట ఈపంతులవారికని అహల్య తండ్రియగు ఆనందరావుకును అత్యంత పరిచితము గలిగెను ఈపంతులకు సంతానము లేనందువలన నాయన అన

స్నేహితుని కూఁతురగు అహల్యనే తనకూఁతుగాఁ జూచుచుండెను అహల్య యీపంతుల వారి వద్దనే యెప్పుడును పెరుగుచుండెను ఈమె కాయన తన శిష్యులతోఁ జదువుటయు వ్రాయుటయు నేర్పెను, అనేక గ్రంథములలోని సద్బోధ లీమెకుఁ గఱపెను ఇతఁడు చెప్పు భారత భాగవతాది గ్రంథములలోని కథలన్నియు నహల్య సావధానమతియై వినుచుండెనఁట సీతాదేవి వనవాసము, ద్రౌపదీదేవి యజ్ఞాతవాసము, దమయంతీదేవి కష్టములు, సావిత్రీదేవి విపత్తులు, వారి పాతివ్రత్యము మొదలైన సాధ్వీస్త్రీలవృత్తాంతములు మహాప్రేమతో వినుచుండెను ఇట్టి కథలను మరల మరలఁ జెప్పుమని పంతులను వేఁడుచుండెను చిన్నతనమునందు విద్య నేర్చి యిట్టి సాధ్వీమణుల కష్టములన్నియు విని యున్నదిగనుకనే, తరువాతఁ దనమీఁదికి వచ్చిన యాపదల నన్నిఁటిని ధైర్యముతో సహించుటకు సమర్థురాలాయెనని చెప్పుటకు సందేహములేదు చిన్నతనమునందీమె నేర్చుకొనిన విద్యాప్రభావముచేతనే, తరువాత వచ్చిన కష్టసమయములయందు సద్గ్రంథములు చదువుకొని మనోదుఃఖమును శమించుకొని, తన కర్తవ్యములను జేయఁగలిగినది ఇందువలన రెండు సంగతులు స్పష్టమగుచున్నవి ఒకటి యేమనఁగా, అహల్యాబాయిగారి కాలమునందును స్త్రీవిద్య యుండెను రెండవదేమనఁగా, స్త్రీలు విద్య నేర్చినయెడల వారికెప్పుడును ఆవిద్య లాభప్రదమే యగును గాని నష్టప్రదము కాదు

ఇట్లు ప్రవృద్ధమానయగు అహల్య తొమ్మిది సంవత్సరములది కాఁగానే యామె వివాహము చేయుటకై యామె తండ్రి వరుని వెతకసాగెను కాని యానందరావు బీదవాఁడగుటచే నాతని కొమార్తెకు మంచి సంబంధము త్వరగా దొరకకపోయెను కాని సుయోగమువలన దొరకక దొరకక యొక గొప్ప సంబంధము దొరకెను ఆవిధమెట్టులనిన —

ఈసమయమున బాలాజీ బాజీరావు పూనాపట్టణమందు పేష్వాగా నుండెను ఈయన తమ్ముఁడు రఘునాథరావు పేష్వాగారు మల్హారరావు హోళకరను సర్దారును, అతని కుమారుఁడగు ఖండేరావును వెంబడిఁదీసికొని ఉత్తరహిందూస్థానమునకు యుద్ధార్థమై వెళ్ళి, శత్రువులను జయించి, తిరిగి పూనాపట్టణము వెళ్ళునప్పుడు పాథరవటీగ్రామములో బసచేసిరి ఆనందరావుగారి యింటియెదుట నొక గొప్ప హనుమంతుని దేవాలయముండెను పేష్వా లాగ్రామమునకు వచ్చినప్పుడెల్ల నాదేవాలయమునందే దిగుచుండిరి కనుక నీపర్యాయముగూడ రాఘోబా పేష్వాగారిచ్చటనే దిగిరి ఆరోజు బడి పంతులు పిల్లల కందఱకు సెలవిచ్చి, తాను పేష్వావారి వద్దికి వెళ్ళి, గుడిలోన ముచ్చట లాడుచుండెను ఒక నిమిషమైన గురువును విడిచి నిలువనియహల్య యప్పుడు

గురువుపద్దికి వచ్చికూర్చుండెను శృంగార ప్రబంధంబులయందుఁ గవులు వర్ణించిన స్త్రీలవలె నహల్య చంద్రముఖి గాకపోయినను, ఆమె ముఖముపై స్వాభావిక రాజ ప్రభ యుండుటవలన నామె చూచువారిక బహు రమ్యముగా నుండెను ఈమెను జూచి రఘునాథరావు పేష్వా, పంతుల నీమెయెవరని యడిగెను అప్పుడా పంతు లీమె వృత్తాంతమును జెప్పి యీమె సుగుణసంపదలను మిగులఁ గొనియాడెను అంతట ఖండేరావున కీమె యోగ్యమైన భార్యయని నిశ్చయించి రఘునాథరావు పేష్వాగారు ఖండేరావు తండ్రియైన మల్హారరావుగారి యనుమతి యడిగి, ఆయనసమ్మతి పుచ్చుకొని యనందరావును బిలిపించి, ముహూర్తము నిశ్చయించి సుముహూర్తమున నహల్యా ఖండేరావులకు వివాహముచేసిం ఇట్లుబీదవాని కూఁతురైన అహల్య యొక మండలా ధీశ్వరుని భార్యయాయెను కనుక మనము నిఁక నీమెను అహల్యయను సామాన్య నాముముతో వాడక, ఆనందీభాయియన్న గౌరవ నామముతోనే వాడుదము ఇట్లు అహల్యాభాయి చరిత్రరూపమైన నాటకములోని ప్రథమాంకము సమాప్తమాయెను ఐనను రెండవ యంకములోనికిఁ బోవకమునుపు, అహల్యాభాయిగారి భర్తయైన ఖండేరావుగారి వంశమును గురించి కొంతవ్రాయుట యప్రాసంగికము కానేరదని, యిచ్చట సంగ్రహముగ వ్రాసెదను

పునాపట్టణమువద్ద హెూళనుచిన్న పల్లెయుండెను అచ్చటనొక ఖండూజీయను గొల్లవాఁడు కాపురముండెను అతనికి మల్హారీయని యొక కుమారుఁడు గలిగెను. కుమారుఁడు చిన్నవాఁడుగ నుండఁగానె ఖండూజీ మృతుఁడయ్యెను తండ్రిచనిపోయినతరువాత మల్హారీ తనమేనమామగారి యింట్లొ పెరుగుచుండెను అచ్చట నీతఁడు మామగారి పశువులనుమేపుచు కాలక్షేపము చేయుచుండెనఁట పశువులను మేపుచుండినను చిన్నతనమునం దనేకపర్యాయములు, మల్హారీయొక్క సాహసము, శౌర్యము, ఆజ్ఞాధారకత్వము మొదలైనగుణము లతనిమామగారికిఁ గానిపించెను అప్పుడతఁడు తనయల్లుని పశువులు గాయవలదనిచెప్పి, యతనికొఱకు, సేనాపతిదాభాడేయను సైన్యాధిపతియొక్క సైన్యమునందు చిన్నబంటుపని సంపాదించియిచ్చెను. అప్పటినుండి మల్హారీయొక్క శౌర్యము గానుపింపసాగెను ఎంతధైర్యముగలిగినను, ఎంతశౌర్యముగలిగినను, ఈగుణములను జూపించుటకు యోగ్యమైన ప్రసంగము లేనియెడల నీగుణములు ప్రసిద్ధికిరానేరవు మల్హారి సైన్యమునందుఁ బ్రవేశించినప్పుడు పూనాపేష్వాకును, ఢిల్లీబాదుషహాకును యుద్ధము జరుగుండెను కొద్దిగ శౌర్యముఁజూపినందున శిలేదారను అధికారమిచ్చి మల్హారీని ఈయుద్ధమునకుఁ బంపిరి ఆయుద్ధమునందు మల్హారి తన శౌర్యమును, చాతుర్యమును యుద్ధకౌశలమును జూపినందున

నతనికి నైజమువందల గుఱ్ఱపుబంట్లపై నధికారముదొరికెను తరువాత మాళవ ప్రాంతమునం దీరఁడు దాయబహాదరను డిల్లీశ్వరుని సైన్యాధిపతిని గెలిచెను ఇందు చకు మెచ్చి బాజీరావుపేష్వాగారతనికి మాళవప్రాంతమిచ్చి, సుభేదార్ మల్హారరావు హోళకరుఅన్న బిరుదునొసంగిరి ఇట్లు హోళను కుగ్రామమునందుఁ బుట్టి మల్హారిగొల్లవాఁడు, తనశౌర్యధైర్యములచే నిందూరు సంస్థానమునకురాజై మల్హారీరావు హోళకరను బిరుదునుసంపాదించుకొనెను ఇట్లు తన జన్మభూమియైన హోళగ్రామమును ఇతిహాసమునందు నజరామరముగాఁజేసెను ఈయన భార్యపేరు గౌతమాభాయి వీరికి ఖండేరావను కుమారుఁడు గలిగెను ఇతఁడే యహల్యాభాయి పెనిమిటి ఈతఁడు చిన్నతనమునుండియు సబలుఁడై, తండ్రివలెనే శౌర్యధైర్యసాహసములు గలవాఁడని విఖ్యాతుఁడయ్యెను

(౨) అహల్యాభాయిగారి సంసారసుఖము—ఇసుకమయమై, ప్రచండమార్తాండ కిరణములచేఁ దప్తమై, భయంకరమైయొప్పునిర్జనప్రదేశమునందు నడుగు లెండపడిఁ బుర పురఁబొక్క మధ్యాహ్న సమయమునఁ బ్రవాసముచేయు బాటసారికిఁ ద్రోవలో విస్తీర్ణమైన యామ్రవృక్ష సమూహముయొక్క విస్తీర్ణఛాయయుఁ జల్లని జలాశయమును గానిపించినయెడల నెంతియానందమగునో యంతియానందము, దుఃఖపరంపరలతో వ్యాప్తమై యీ చరిత్రాత్మకమైన నాటకమును జూచువారికి 'సంసారసుఖము'ను రెండవయంక మియ్యఁగలదు అహల్యాభాయిగారి వివాహమైనప్పటినుండి పదిసంవత్సరములవఱకు జరిగినకాల మామెజీవితములోని యత్యంత సుఖకరమైనకాలమని చెప్పవచ్చును అహల్యాభాయిగారి వివాహమైనప్పటినుండియు నామె విశేషముగా నత్తవారింటనే యుండెను ఆమె చిన్నప్పటినుండియుఁ బీదవారియింటఁ బెరిగినదైనను, విద్యయు, స్వాభావికచతురతయు గలదిగావున, నత్తవారిల్లు ప్రవేశించినతోడనే రాజయువతులకు శోభించెడి సుగుణములన్నియు నేర్చుకొనెను • ఇఁకగృహమునందలి బాంధవులతోడ నీమె యెట్లువర్తించుచుండెనో చూతము

మొదటినుండియు నీమె మామగారగు మల్హారరావు ఈమెను బహుప్రేమించుచుండెను ఈమెయు నతనికి సేవచేసి, యతనియాజ్ఞఁ దప్పక వినుచు, దినదినమాతని కృపను అధికముగా సంపాదించుచుండెను ఈమెసుగుణ సంపదఆనుజూచి యింటిలోని వారందఱికంటెను ఈమెను మామగారధికముగాఁ జూచువాఁడు ఈమెగృహమునకు వచ్చిననాటినుండియు ననేకయుద్ధములయందు జయము సంప్రాప్తమైనందున మల్హారరావు తనకోడలిని జయశ్రీయొక్క యపరావతారమని యెంచుచుండెను ఏయుద్ధమునకు వెడలినను మొదలనహల్యాభాయియాజ్ఞఁ బుచ్చుకొని, యామెవిజయము

దొరకుననని చెప్పినయెడల యుద్ధమునకు వెళ్లును ఇట్లు వినయాదిసద్గుణములతో నహల్యాభాయి మామగారి పూర్ణకృపనుబొందెను

ఈమె యత్తగారగు గౌతమాభాయి గృహకృత్యములయందుబహుదక్షురాలైనను, చాలకోపముగలది వివాహముకాఁగానే సూక్ష్మబుద్ధిగల యహల్య, అత్తగారియొక్క కోపస్వభావమును గుర్తెఱిఁగి, యామెకుఁ గోపమురాకుండునటుల వర్తించుచుండెను ఎందులగుఱించియు నత్తగారికి నెదురు మాటలాడినదికాదు ఎల్లప్పుడును అత్తగారి యిచ్ఛప్రకారము నడుచుచు, అత్తగారి సద్గుణములనన్నిటిని గ్రహించుచు, నామె చేత నెల్లప్పుడును ఆశీర్వచనములనే పడయుచుండెను ఇంతచిన్నవయస్సునందిట్లు ప్రవర్తించుటకెంతవిద్యాబుద్ధులు కావలయునో చదువరులే యోచించఁగలరు

అహల్యాభాయి కిద్దరాడుబిడ్డలుండిరి వారిరువురును ఖండేరావుకంటెను పెద్దవారే ఖండేరావుగారి పెద్దక్కగారి పేరు హరికుభాయి. చిన్న యక్కగారిపేరు ఉదాభాయి వీరిని అహల్యాభాయి సొంతయక్కలవలెఁ జూచుచుండెను, ఇందువలన వారును మరదలిపై నత్యంతానురాగముతో నుండిరి ఖండేరావుగారి వివాహము గాకమునుపే వీరి వివాహమైనందున నహల్య వచ్చినతరువాత వీరు బహుళా యత్తవారి యింటనే యుండుచువచ్చిరి ఐనను అహల్యాభాయి వారి నప్పుడప్పుడు పిలిపించి, చాలరోజులవఱకుఁ దనయొద్దనే యుంచుకొని, వారికిఁ దాను నేర్చినవిద్యను నేర్పెను, తాను విన్న కథలన్నియు వారికిఁజెప్పెను ఇట్లు వీరుముగ్గురును నిష్కపటమైన ప్రేమతో నక్కచెల్లెండ్రవలె వర్తించుచుండిరి.

అహల్యాభాయిగారికి సేవచేయుటకయి యనేక దాస దాసీలుండినను వారి నెన్నడును ఆమె యెంతమాత్రము బాధపెట్టినదికాదు వారి నెన్నడైనను తిట్టి యెఱుఁగదు అందఱిని బహుదయతోఁ జూచుచుండెను తనకు నత్తగారును మామగారును ఇచ్చిన ధన మామె తన సేవకుల యక్కరలు దీర్చుటయందు వ్యయపరుపుచుండెను బీదవారి సంతోషమునుజూచి తానును సంతోషపడుచుండెను ఈసద్గుణము చేతనే తరువాత నహల్యాభాయి విశేష కీర్తినిజెందెను

దేవుని యందు నహల్యాభాయికత్యంతభక్తియుండెను చిన్ననాటి యీసద్గుణ మామెను ఐశ్వర్యకాలములోను విడిచినదికాదు అత్తగారు, మామగారుచేసెడిపూజల కంటెను ఈమెయధికపూజలును, జపములను జేయుచుండెను ఈభక్త్యతిరేకమునకై యీమెను ఇంటివారందఱునుపరిహసించెడి వారఁట

వివాహమైన తరువాత నైదుసంవత్సరముల కామె వ్యక్తురాలు ఆయెను అంతవఱకు మన హిందూఆచారములలో భార్యాభర్తలకు సంభాషణ లేనందువలన నప్పటి

వఱకు నహల్యాభాయి పెనిమిటియందుఁ దనకుఁగలయనురాగమును జూపలేకపోయెను కాని తల్లిదండ్రులవలనఁ దన భార్యయందుఁ గల యలౌకిక సద్గుణములను వినుచుండి నందున, ఖండేరావునకుఁ దన భార్యయం దదివఱకె యత్యంతాను రాగము గలిగెను ఇఁక భార్యాభర్తలేకమైన తరువాత నహల్యాభాయి తన భర్తతో నెట్లు వర్తించెనో చూతము

చిన్నప్పుడామె గురువువద్ద వినిన, సీత, ద్రౌపది, దమయంతి మొదలైన సాధ్వీమణుల చరిత్రంబులు మనసున దృఢముగానుంచుకొని యాసాధ్వీమణులవలెఁ బతి సేవచేయవలయునని నిశ్చయించెను, ఆప్రకారమే చేయుచుండెను పతియే పరమదైవతమని నమ్మి, యతనిసేవయందును, అతని యాజ్ఞను శిరసావహించుట యందును, ఆయనను సదా సంతోషపెట్టుటయందును సదా మనోవాక్కాయములతో తత్పరురాలైయుండెను పెనిమిటికంటె వెనుక నిదురించుట, ఆయనకన్న మొదల మేల్కొనుట మొదలైన ధర్మములన్నియుఁ దప్పక చేయుచుండెను ప్రతిదినము ప్రాతఃకాలమున ఖండేరావు వేటాడుటకు వెళ్ళి మధ్యాహ్నమునకు వచ్చుచుండెను అప్పటివఱకు నహల్యాభాయి యెవరెంత చెప్పినను, భోజనము చేయునదికాదు ఖండేరావింటివద్ద లేనప్పుడెల్లను, పెనిమిటి గ్రామాంతరమునకువెళ్ళి నప్పుడు స్త్రీలు చేయవలసిన నియమములన్నియు నీమె పాలించుచుండెనఁట ఇట్టి యకృత్రిమ ప్రేమగల భార్యను, ఖండేరా వత్యంతాదర బుద్ధితోను, అనుపమేయప్రేమతోను జూచుచుండెనని వేరుగ వ్రాయవలెనా!

ఈసుశీలముగల దంపతు లొండొరులపై నధికానురాగముతో దినములుగడపుచుండ రెండు సంవత్సరములకు వీరికి మాలిరావను కుమారుఁడు గలిగెను తరువాత మూడు సంవత్సరములకు నొక కన్యారత్నము పుట్టెను ఈమెపేరు ముంచాభాయి ఈమెతల్లివలెనే సాధారణరూపవతి, గాని తల్లివలెనే సద్గుణ సంపన్నయయ్యెను

ఇట్లు అత్తమామల సంపూర్ణకటాక్షము, భర్తయొక్క యమితాను రాగము, ఆడుబిడ్డలప్రేమ, సేవకజనుల భక్త, కన్యాపుత్రుల బాలలీలలు, అపరిమితైశ్వర్యము మొదలైన సుఖసాధనము లేకభవించి తన్నుకొల్చువ, అహల్యాభాయి కొన్నిసంవత్సరములు సౌఖ్య సముద్రములో మునిగియుండెను

చదువరులారా! చరిత్రనాటకముయొక్క సౌఖ్యపూరితమైన రెండవయంకము సమాప్తమైనది ఇఁకమూడవయంకముఁ జూచుటకు సిద్ధముగండు

(౩) <u>అహల్యాభాయిగారి వైధవ్యమును, ఆమె రాజ్యముచేయుటయు</u>—ఇంత వఱకు మనోరంజకమైన వర్ణనమువినిన చదువరులిఁక దుఃఖపరంపరలతో వ్యాప్తమై

యున్న వర్ణనము వినుటకు ధైర్యము నవలంబించి సిద్ధము కావలెను ఈమూడవయంకము
నందు నహల్యాభాయిగారి కష్టము లనేకములు వర్ణింపఁబడినను, ఏసత్కృత్యముల
చేత నామెకీర్తి యజరామరమైనదో యాసత్కృత్యములుగూడ వర్ణింపఁబడును
గనుక నీయంకము శుభాశుభవర్ణనలతో నిండియుండును

పైనివ్రాసినప్రకార మహల్యాభాయి పరమసౌఖ్యంబు లనుభవించుచుండఁగా
నన్నియైహిక సౌఖ్యములు క్షణభంగురంబులై నాశమును జెందినట్లు, అహల్యాభాయిగారి
సౌఖ్యమును క్షణభంగురమాయెను అట్టిసౌఖ్యములో నామె బహుదినములుండిన
పక్షమున నామె కీర్తివెలువడదని కాఁబోలు నీశ్వరుఁడామెపై కష్టములఁ బంపెను
ఆమె మామగారగు మల్హారరావునకుఁ దురుష్కులతో యుద్ధము సంభవింపఁగా సమర
ప్రియుఁడగు ఖండేరావత్యంతోత్సాహముతోఁ దండ్రినిగూడి యుద్ధమునకు వెడలెను
అతఁడు శత్రువులను బట్టుకొన ప్రయత్నించునంతలో శత్రుసైన్యమునుండి యొకగుండా
కస్మికముగావచ్చి యతని మస్తకమునకుఁ దగిలినందున నతఁడు మృతిఁజెందెను ఇటులు
దన సౌభాగ్యము నష్టమైనదని వినఁగానే, పతివ్రతాతిలకమగు అహల్యాభాయి,
సౌభాగ్యహీనయై యుండనోర్వక, ప్రాణసమానుఁడగు పతిని నెడఁబాయ నిచ్ఛలేక
సహగమనమునకు సిద్ధమయ్యెను పుత్రమరణంబగ్నియై తనహృదయము నిదివఱకే
కాల్చుచుండఁగా మల్హారరావహల్యాభాయి సహగమనమునకు సిద్ధమైనదన్న మాటవినఁ
గానే యత్యంత దుఃఖితుఁడై యామెవద్దకువచ్చి యిట్లనియె "అమ్మా నాయందు దయ
లేక ఖండూ (ఇది ఖండేరావుముద్దుపేరు) నన్ను విడిచివెళ్ళినాఁడు ఇఁక నీవును వెళ్లఁ
దలఁచితివా ? ఈముసలివానిపై నీకుఁ గరుణలేదా ! చనిపోయిన దహల్యయనియు,
నీవే నాకుమారుఁడవగు ఖండూయనియును కొనియెదను ఇంతనిష్ఠురతనువహించి నన్ను
ను, పిల్లలనువిడిచిపోకుమా" ఇట్లనేకరీతులఁ గోడలిని వేడుకొనియు, నామెకు ననేక
సమాధానములు చెప్పియు, నామెను సహగమనముఁ జేయకుండఁ జేసెను ఇటులహల్యా
భాయి లోకోపకారముచేయుచు వైధవ్యదశయందే కాలముగడుపుటకు నిశ్చయించెను
హిందూస్త్రీల వైధవ్యమంతటి ఘోరనరకము వేఱొకటిలేదని సకలజనములకుఁ దెలిసిన
విషయమే ఇట్టి హిందూవైధవ్యమను అనుపమేయ నరకకూపములో మునిగియు
నహల్యాభాయి, ఈశ్వరభక్తి మొదలైన సాధనములచే మహాధైర్యముతో కాలముగడుపు
చుండెను కాని యీమె యెంతెంతధైర్యము నవలంబించుచుండెనో యంతంత యధిక
దుఃఖము లామెకు రాసాగెను ఇట్టికష్టములామెపై తెచ్చినందునను మనమీశ్వరుని
నిందింపఁగూడదు ఇట్టికష్టము లామెకు సంప్రాప్తము కాకుండినయెడల నానారీమణి
ప్రభావమడఁగియుండి, యార్యస్త్రీలమగు మాకు, మాలోన 'సిట్టినారీరత్నముద్భవిల్ల

మస్తులనందఱిని పవిత్రలనుగఁజేసెనను గర్వమునకవకాశలేక యుండుననియు, విద్య నేర్చిన స్త్రీలు కష్టసమయమునను సన్మార్గమును వదలక మహాధైర్యముతో నుందురనియు సిద్ధాంతీకరించుటకు, ఈశ్వరుఁ డీకష్టము లహల్యాభాయికిఁ దెచ్చెను కాఁబట్టి యా సర్వేశ్వరుని మనము పొగడవలసియే యుండును

పతివిరహ దుఃఖము కొంచె మారుచుండు నంతలో, నామెను సహగమనము నుండి త్రిప్పి పుత్రభావముతోఁ జూచుకొనుచున్న యామె మామగారగు మల్హార రావుగారు గతించిరి ఐనను ఆమె ధైర్యశీల గనుకఁ జిన్ననాఁడు చదివినవిద్యాప్రభావముచే సద్గ్రంథములను జదువుకొనుచు దుఃఖనివారణముఁ జేసికొను చుండెను ఈ సంగతులన్నియు ౧౭౫౪ వ సంవత్సర ప్రాంతమున జరిగినవి అనఁగా నీమె కప్పటికి నిరువది మూడు సంవత్సరముల వయస్సుండెను మామగారు చనిపోయిన పిమ్మట నాలు మాసములకు నీమె కుమారుఁడగు మాలేరావు గతించెను ఈమాలేరావు వలన నీమెకు నెంతమాత్రము సుఖములేకయుండెను ఎందుకనఁగా నితఁడుబహుదుర్మార్గుఁడు ఇతఁడు దుర్మార్గుఁడైనందువలన నీయనకు రాజ్యమీయఁ గూడదని పలువురు చెప్పిరి కాని పేష్వా గారి యాజ్ఞచేత నితనికి రాజ్యము దొరికెను కాని యితఁడు బహు దుర్మార్గవృత్తితో నడుచుచుండెను అహల్యాభాయి బ్రాహ్మణులయం దధికాదరముగలదై వర్తించు చుండునని యెఱిఁగి వారినే యతఁడు విశేషబాధలు పెట్ట సాగెను బ్రాహ్మణులకు వస్త్రదానము చేయుమని తల్లిగారు చెప్పినయెడల బ్రాహ్మణులను బిలిపించి, వస్త్రములలో తేళ్ళనుంచి వారికి నిచ్చుచుండెను సువర్ణదానము చేసెదనని చెంబులలో నాణెము లుంచి, వానిలో పురుగులనుబెట్టి బ్రాహ్మణులకు నిచ్చెడి వాఁడఁట' ఇట్లు బ్రాహ్మణు లనేమి యితరజనులనేమి నిష్కారణముగా బాధపెట్టుచుండెను ఇటులు మాలేరావు సర్వభూతములయందు మిక్కిలి దయగల యహల్యాభాయిగారి కత్యంత దుఃఖ కారకుఁడగుచుండెను ఇట్టిదుష్టుఁ డీలోకమునందుండినయెడల తనభక్తురాలగు అహల్యాభాయికి నత్యంత దుఃఖమగునని కాఁబోలును పరమేశ్వరుఁడు వానినిత్వరలోనే యిహలోకమునుండి తీసికొనిపోయెను తనకుమారుఁ డత్యంత దుర్మార్గుఁడని తలఁచి యహల్యాభాయి యాతనిని ఏనుగులచేతను గుఱ్ఱములచేతను త్రొక్కించి చంపెనని వదంతిగలదు కాని యీవదంతికి నితిహాసమునం దాధారమేమియులేదు అహల్యాభాయిగారి న్యాయప్రియతను జూపుటకై యెవరో యిట్టికథను గల్పించినారు ఇందు విషయమై మాల్కముదొరగా రిట్లువ్రాసియున్నారు "మాలేరావు మరణసంబంధమైన వదంతి కొందఱాంగ్లేయులువిని నమ్మిరి కాని నేనంతతో నూరకుండక యహల్యాభాయి యందిట్టి కళంకము గలదా, లేదా యని యత్యంత సూక్ష్మరీతిగా విచారణ చేసితిని

కాకరపర్తి - బుచ్చిపాత్రకవి

ఈకవి సత్యవతీ పరిణయమనెడి యైదాశ్వాసముల ప్రబంధమును రచియించెను ఇతఁడు వైదికబ్రాహ్మణుఁడు, కాశ్యపగోత్రోద్భవుఁడు , ముఖలింగక్షేత్ర మాహాత్మ్యాది కావ్యములను రచియించిన కృష్ణకవిపుత్రుఁడు ఈకవియొక్క మనుమఁడును సోదర పుత్రుఁడును జీవించియుండుటచేఁ గవి యేఁబది యఱువది సంవత్సరముల క్రిందట నుండినవాఁడనుట స్పష్టము కవి కథాంశమును రచియించి గ్రంథమును శ్రీరాజా (మహారాజా) గొడేనారాయణ గజపతిరాయనింగారి జనకునకంకితముచేయఁ దలఁచెనుగాని యతఁడు కృత్యాదిపద్యములను, ఆశ్వాసాద్యంత పద్యములను రచియింపకయే మృతి నొందెను అటుతరువాత శ్రీమహారాజా గొడేనారాయణగజపతిరాయనింగారి కోరిక పయిని కవికిపారంపర్యమున సోదరపుత్రులగు వేంకటశాస్త్రిగారును పౌత్రులగు సీతారామ శాస్త్రిగారును గ్రంథోపోద్ఘాతమును, ఆశ్వాసాద్యంత పద్యములను పూరించి కృతిని ౧౯౨౭వ సంవత్సరమునందు శ్రీరాజా గొడేనారాయణ గజపతిరాయనింగారి కంకితముచేసిరి వీరిచేఁ గృత్యాదియందు రాజాగారి వంశాభివర్ణనము విశేషముగాఁ జేయఁబడినది సత్యవతీ చరిత్రమునందలి కవిత్వము నిర్దుష్టమయి హృద్యముగానున్నది కవనమార్గమును జూపుటకయి సత్యవతీ పరిణయములోని కొన్నిపద్యముల నిందుదాహరించుచున్నాను —

చ ఇలఁగలకోటలన్ గెలిచి యెన్నికకెక్కఁ బురీలలామకో
జ్జ్వలమణివప్రమం చరసి వారిజసూతి తదంఘ్రిసీమఁ బ
చ్చలచెలువంపుటందియల సద్బిరుదాంకము సంఘటించెనా
నలరు నమేయశైవలయుతాంబుకదంబము ఖేయ నుప్పురిన్ ఆ ౧

చ పరమతపోధనప్రవరు భవ్యగుణప్రకరుం దపఃకృశాం
గరుచిరు భస్మభాసురు నఖర్వతటిత్పటలోజ్జ్వలజ్జటా
భరు మృగకృత్తికాదరు సుపాణిధృతాక్షసరుం గమండలు
స్ఫురితకరుం గనుంగొనియె శోభితదండధరుం బరాశరున్ - ఆ ౨

చ సమధికరాజ్యలక్ష్మియను చందనవల్లిక జాహ్నవే యుదు
ర్దమఫణిరాజు చేరనివిధంబొనరింపఁగఁ జాలినట్టి మం
త్రముల తెఱంగుఁ జూపఁగను బ్రోఢివహించెదవేని రాజకా
ర్యముఫలియించు మంత్రివర రాజహితప్రతి

ఉ ఎల్లెడలందుఁ జీఁకటులహెచ్చులుచెల్లెఁ బయోధివృద్ధి పా
టిల్లెఁ జకోరభుక్తులుఘటిల్లె వియోగిహృదంతరంబు ఖే
దిల్లె రథాంగదంపతుల తేజముడొల్లె రతీశునాజ్ఞ వ
ర్తిల్లెను జంద్రికాప్రతతి దిక్తరుకోటులనల్లె నయ్యెడన్ — ఆ ౪

మ అవనీనాయకులందఱు న్వినుఁడు గుర్వర్థానుసంధాన గౌ
రవమొప్పన్ సమయస్థితిన్ సలిపితిన్ బ్రవ్యక్తమౌనట్లు స
త్యవతీదేవికి నుద్భవించినసుతుం డర్హుండు ప్రస్ఫారకౌ
రవరాజ్యంబు భరింపఁగా సకలగోత్రావల్లభుల్గొల్వఁగన్ — ఆ ౫

ఓరుగంటి - సోమశేఖరకవి

ఈకవి రామకృష్ణార్జునరూపనారాయణీయమను నాలుగాశ్వాసముల త్ర్యర్థి కావ్యమును రచియించి శ్రీపూసపాటి నారాయణరాజుగారి కంకితముచేసెను పుస్తకముయొక్క పేరుచేతనే యిందు రాఘవ యాదవ పాండవార్థము లిమిడియున్నవని తెల్లమగుచున్నది ఈకవి వైదికబ్రాహ్మణుఁడు, కౌండిన్యసగోత్ర సంభూతుఁడు ఇతఁడు సంస్కృతాంధ్రములయందు చక్కని వైదుష్యము కలవాఁడయి కవితారచనయం దత్యంతసామర్థ్యము గలవాఁడుగానుండెను ఇతఁడు నూఱుసంవత్సరములకు లోపలి వాఁడు ఈతని త్ర్యర్థికావ్యములోనివి కొన్నిపద్యము లిందుదాహరింపఁబడుచున్నవి —

శా సంభూతాతివిభూతిదర్పనకళాసంపన్నుఁడా రాజు స
ద్గాంభీర్యాంబుధి యేలె సర్వధరణిన్ గాంగేయచాపోరుసం
గంభప్రౌఢిసహాయుఁడై విదురసారన్యాయమార్గంబుతో
శుంభత్కీర్తి మహోత్పలప్రియకులస్ఫూర్తుల్ విజృంభింపఁగన్ — ఆ ౧

ఉ సంతసమొప్పఁ దోఁచెను వసంతము మంజులకోకిలస్వనా
క్రాంతము కోరకప్రకరకాంతము బంభరగానశోభితా
శాంతము సర్వమంగళనిశాంతము మోచితమానమానినీ
స్వాంతము ధూతసత్పథికశాంతము ఫుల్లలతాంతతాంతమై — ఆ ౨

చ సుజనకృతస్తవా జనకసూక్తి యలంఘ్య మదెన్నిచూడఁ దా
నిజము సమక్షమందుఁ దగనిన్ను సమర్థునిగాఁదలంచి త
ద్ర్వజము నుతింపఁ బంచుపని వారికచేయ సుధర్మసంస్థితిన్
గుజనులు సైసుక్క శ్రీహరిని గొల్చినవాఁడనయంబు నెమ్మదిన్ — ఆ ౩

శా. కళ్యాణీ భవదర్పితోగ్ర వరసత్కారుణ్యతన్ సద్విషత్
కళ్యాణీ ధరవిఘ్నవన్యవసతీకాండప్రభూల్లంఘునా
కళ్యాణాతిశయంబు నాకు నిచటన్ గల్గెన్నిరాఘాటమై
కళ్యాణాంబరకాంత జేయుము కృపన్ గాంభీర్యధీ ప్రౌఢచెన్ ఆ ౪

దామరాజు - లక్ష్మీనారాయణ

ఇతఁడు బృందావన విహారమనెడి మూడాశ్వాసముల పద్యకావ్యమును రచియించెను ఇతఁడాఱువేల నియోగిబ్రాహ్మణుఁడు, శ్రీవత్సగోత్రుఁడు, శివరామామాత్యపుత్రుఁడు ఇతఁడు తన బృందావన విహారమును మల్కాపురములోని సీతారామస్వామి కంకితమొనర్చెను ఇతఁడు తరువాత గోదావరిమండలములోని యేలూరునకువచ్చి యచ్చట నివాసమేర్పఱచుకొన్నట్టు తెలియవచ్చుచున్నది. ఈతని సంతతివారు మూడుతరములనుండి యేలూరునందున్నారు ఇతఁడఱువది సంవత్సరముల క్రిందట నుండినవాఁడు ఈతని కవిత్వమునందు వ్యాకరణదోషము లనేకములు గానవచ్చుచున్నను, మొత్తముమీఁదఁ గవిత్వము మృదువుగాను మనోహరముగానునున్నది బృందావనవిహారములోని రెండుమూడుపద్యముల నిందుదాహరించుచున్నాను —

ఉ. ధారుణిలోనఁజూచి విశదంబుగ నెంచిన స్త్రీలకందముల్
చారుగుణప్రధానములు చక్కఁదనంబున కేమిలెక్క యా
సారసగంధికిన్ మిగులఁ జక్కదనంబుకు భూషణంబుగా
మీఱె లసద్గుణావళియు మించుగ సొంపుగ నెన్నిభంగులన్ —ఆ ౧

మ. కులగోత్రంబులులేక నిర్మలముగా గూఢీకృతాధిక్యని
స్తులమాధుర్యనిరూపదీపకలితస్థూలైకతా నిర్గుణో
జ్జ్వలులై జన్మములంచుఁ బూనుకొని కృష్ణస్వామి రాముండు గొ
ల్లలకుం జేతురు చేయరానిపనులన్ లజ్జించెదం జెప్పఁగన్ —ఆ ౨

చ. మొఱలిడువారిమొఱ్ఱ లవి ముందుగ విందును వెంటనుందు నా
కఱమఱలేదు వారియెడ న్యాయముగా విహరింతు నెంతుఁ ద
త్తఱమున వారియాపదలు దాటఁగఁజేయుదుఁ దత్క్షణంబునన్
మఱవక నన్నుఁ గొల్చుటకు మాటుగనుండెద నింతెచూడరే —ఆ 3

కానాల - నరసింహకవి.

ఈకవి హరివంశములోని యాశ్చర్యపర్వమునందలి శేషధర్మముల నెనిమిదాశ్వాసముల పద్యకావ్యమునుగా రచియించెను ఈతఁడు నందవరీక నియోగిబ్రాహ్మణుఁడు, వాశిష్ఠగోత్రుఁడు, వేంకటేశయామాత్య పుత్రుఁడు, ఈతని వాసస్థలము తఱిగొండగ్రామము, ఇతఁడు తనశేషధర్మగ్రంథమును తఱికొండ నృసింహస్వామి కంకితముచేసెను. ఈతని కాలమేదియో తెలియరాలేదు ఇతఁడు తన గ్రంథమునందు

"గీ ఆంధ్రవిద్వజ్జనాచార్యు నన్నపార్యు। సుజనగుణమానసోత్పలసోము సోము
సురుచిరాలంకృతిభ్రాజిసోమయాజి। సత్కవిసనాథు శ్రీనాథు సన్నుతింతు"

అని యాంధ్రకవులను వర్ణించుచోఁ దమనందవరీకులలో సుప్రసిద్ధులైన పెద్దనాదికవులను సహితము వర్ణించియుండలేదు ఇంతమాత్రముచేత నితఁడు పెద్దనాదికవులకంటెఁ బూర్వుఁడనికాని వారితోడి సకాలికుఁడనికాని చెప్పవలనుపడదు ఇతఁ డించుమించుగా నూఱు నూటయేఁబది సంవత్సరముల క్రిందట నుండియుండవచ్చును అక్కడక్కడఁ గొన్ని విలక్షణములైన ప్రయోగములున్నను కవిత్వము మొత్తముమీఁద మృదువయి నిరర్గళధార కలదిగానున్నది ఈతనిశేషధర్మములలోనుండి కొన్ని పద్యముల నిందుదాహరించుచున్నాను.—

చ. పటుతరమేఘమండలవిభాసితసౌధచయోపరిస్థితో
త్కటవరహేమకుంభసముదాయ ధగద్ధగితోరుకాంతి వి
స్ఫుటచపలాకృతి న్నెఱయఁ జూడఁగవచ్చిన వారలెల్ల ని
చ్చటఁ గలచంచలల్ కడునచంచలలం చు భ్రమింతు రెంతయున్. —ఆ ౧

చ. ఘనవిషజంతుపూరిత మగాధము కూపము దీనిఁ జూడు నీ
వొనరఁగఁ గూఁతునియ్యవు తిలోదకమియ్యవు గాన దాన మా
తనువులు జీర్ణతం బొరసె దారుణకూప సమేతకూప మం
దునుబడియున్న వార మతిదుఃఖసమాకులతన్ మహాత్మకా —ఆ ౨

శా. దారాపత్యయుతుం డకించనుఁడు విద్వాంసుండు వేదాంత మా
ర్గారూఢుండును వృత్తిహీనుఁడును నిత్యానందుఁడున్ శ్రోత్రియుం
డైరాజిల్లిన బ్రాహ్మణోత్తమున కత్యానందులై జీవనం
బీరే దాతలు పొందరే సుగతు లుర్వీశా ధరామండలిన్. —ఆ ౩

ఉ. నీసములెందఱో శమనునింగనఁబోయిరి నీకుఁజావు రా
దా సకుఁ బుట్టినిల్లయి మహాకలుషంబులొనర్చి సభ్యులన్

మోసముచేసి నేఁడిటులు మూల్గినఁ బోవు నెతత్ఫలంబు నిన్
బాసినఁ గల్గుమాకఖిలభాగ్యము లేగుము కాలుఁ బ్రోలికిన్ – ఆ ౪

మ. అనుచున్ దూఱి మహీవరా సుతకళత్రార్థంబుగాఁ బాపచిం
తన నర్థార్జనఁ జేసి వారినిరవందం బ్రోతు రంతంబునన్
వెనవెంటం జను డెంతురే కడపటన్ దానొక్కఁడే పోవుటల్
గనియున్ మోహలతానిబద్ధు లగుచున్ గానంగ లేరింతయున్ —ఆ ౫

మ. సతియుం దానును బుత్రపౌత్రయుతుఁడై సంప్రాప్త సర్వేష్టుఁడై
యతిసంతోషము మీఱఁగా మెలఁగి దేహాంతంబునన్ లోకపా
లతతుల్ పూజలొనర్ప స్వర్గసుఖసంప్రాప్తుండునై క్రమ్మఱన్
క్షితిపైఁ బుట్టెను జక్రవర్తియగుచున్ జేతోముదం బొప్పఁగన్ – ఆ ౬

చ. పొలుపగు కాంచనంబుఁ దిలపుష్పము నచ్చెలి నాసికోపమం
బలరఁగ వచ్చి దానినమమాటకుఁ జాలక యూర్ధ్వదృష్టిఁ గో
ష్ఠులఁ దల క్రిందుగాఁ దపము మానుగఁ జేసి ఫలించువేళ మే
నులు విడిచెన్ నలంగఁడె ఘనుండయినన్ బలవద్విరోధియై —ఆ ౭

ఉ. నీవును దీపదానములు నెమ్మిగఁ జేయుము దాన మోక్షమున్
శ్రీవరుఁ డిచ్చు జ్ఞానమును జేకుఱు జ్ఞానముచేత మోక్షమున్
భూవర నీకుఁ గల్గు హరిపూజలొనర్పుము కార్తికంబునం
దీవిమలేతిహాసము మహిన్ వినువారికిఁ గల్గు సౌఖ్యముల్ —ఆ ౧

ఫక్కి – వేంకటనరసయ్య.

ఈకవి శకుంతలాపరిణయమనెడి మూఁడాశ్వాసముల ప్రబంధమును రచియించెను ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు, భరద్వాజగోత్రుఁడు, నారాయణమంత్రిపుత్రుఁడు ఇతఁడు విశాఖపట్టణములోని క్రైస్తవోన్నత పాఠశాలయం దాంధ్రోపాధ్యాయుఁడై యుండెను ఈకవి యీశకుంతలాపరిణయము నలువది సంవత్సరముల క్రిందట ననఁగా ౧౮౬౯ సంవత్సరమునందు ముగించెను ఇతఁడు అమరపదకల్పద్రుమము, నారాయణస్తవము, మదనసాయకాపరిణయము, కవిదర్పణచ్ఛందము, నారాయణశతకము, కుమారీశతకము, అను గ్రంథములనుగూడ రచియించెను ఈతనికవిత్వము సలక్షణమయి మనోహరముగా నున్నది శకుంతలాపరిణయములోని కొన్ని పద్యముల నిందుదాహరించుచున్నాను —

మ. తనరన్ బున్నమరేలఁ దత్పురవరోద్యత్సౌధసంచారికల్
వనజారిన్ ఘనసారఖండమని కేలంబట్టి దీపాగ్రసీ
మను ధూపక్రియఁజూపఁగంది చెలులం బ్రార్థింపఁగా వీడినన్
జనియెన్ వానికి నాఁటనుండి కలిగెం జంద్రాఖ్యయుం జిహ్నమున్ — ఆ ౧

చ. తొలకరి కాదు మించునగఁ దోయజబాంధవుఁ డస్తమింప లే
దలజలజారిరేఖయన నంతటనంతట నాడు మండె మే
త్తళుకు కడానిబొమ్మయనఁ దావులపూవులదీవెయో యనన్
గిలకిల చిల్కపల్కులనొగిం బదపద్యములుగ్గడించునే? — ఆ ౨

చ. సరిసరి పొమ్ము బాల యొకచక్కనిబాలునిఁజూపి పేఁడు నీ
వరసుతుఁ డేనురాణి నని వావిరిఁజెప్పఁ దొడంగుచుంటి వీ
దొరలును మంత్రులున్ ఘనబుధుల్ ననుఁబాయక యుండు రెప్డు వీ
రెఱుఁగనిరీతిగా నడవి నెన్నఁడు నిన్నుఁ బరిగ్రహించితిన్? — ఆ ౩

రామనామాత్యుఁడు

ఈకవి గయోపాఖ్యానమనెడి రెండాశ్వాసముల ప్రబంధమును రచియించెను ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు, తిమ్మనమంత్రి పుత్రుఁడు గయోపాఖ్యానమునకు కృష్ణార్జునసంవాదమని నామాంతరముగలదు ఈతఁడు నూఱు సంవత్సరములక్రిందటి వాఁడయి యుండవచ్చును ఇతఁడు తన గ్రంథమును శ్రీమదహోబిళ నృసింహస్వామి కంకితముచేసెను ఈతని గ్రంథమునందు లక్షణవిరుద్ధములైన ప్రయోగము లనేకములున్నను, మొత్తముమీఁద కవిత్వము సరసముగా నేయున్నది గయోపాఖ్యానములోని పద్యములు రండింటు క్రిందఁజేర్పఁబడుచున్నవి —

ఉ. వారిజనాభ నీవను వాసవనందనుఁడున్న చోటికన్
జేరి హిమాద్రిధైర్యునకుఁ జెప్పితి బుద్ధులు పెక్కురీతులన్
భూరిదయాబ్ధి యాఘనునిబుద్ధిక నేమనియెంచిచూడ నీ
ధారుణిఁ బాండవేయులకు దాపునుదండయు నీవె కా హరీ — ఆ ౧

ఉ. ఏమని చెప్పవచ్చు బళి యీబలపార్థులబాహువీర్యముల్?
రాముని సాటివత్తురు శరాసనవిద్యకు వీరిధైర్యముల్
హేమమహీధరంబునకు నెక్కువ వీరలతోడ మార్కొనన్
సోమధరుండు వాసవుఁడు సూర్యకులోద్భవుఁడైన నోర్తురే — ఆ ౨

ముడుంబి – వేంకటాచార్యుఁడు.

ఈకవి రసప్రదీపికయనెడు మూడాశ్వాసముల వైద్యగ్రంథమును జేసెను ఇతఁడు శ్రీవైష్ణవుఁడు, శ్రీవత్సగోత్రుఁడు, వేదాంతాచార్యపుత్రుఁడు ఇతఁడు గోదావరీ మండలములో నూఱుసంవత్సరములకు లోపల నుండినవాఁడు కవిత్వమునందుఁ గొన్ని స్ఖాలిత్యములు గలవు రసప్రదీపికలోని రెండుమూడు పద్యముల నిందుదాహరించుచున్నాను.—

ఉ పారద గంధకంబు లొకభాగము నాలుగు భాగముల్ నవా
సారము కుప్పెఁ బెట్టి పదిజాములు వండినఁ గెంపుసొంపుతో
ధారుణిఁబుట్టు సిందుర ముదారత నగ్నిగయెత్తు నిచ్చినన్
బోరన రోగపుంజములఁ బోవహరించు నమోఘవీర్యమై — అ ౧

చ ఘృతమును గొండపిప్పలి మిరెంబులతోడుత నభ్రకంబు నం
తతమును జిన్నమెత్తు గొన బారుణమా కఫవాతపిత్త సం
యుతగ్రహణీక్షయంబుల వియుక్తప్రమేహ గుదాంకురంబులన్
గతముగఁజేసి దీపనము గల్గఁగఁ జేయు నమోఘవీర్యమై — అ ౨

ఉ మంచిసువర్ణభస్మము క్రమంబునఁ గొన్నను రాజయక్ష్మముల్
సంచిత కర్మజంబులగు సర్వరుజంబుల భూతవేధలన్
ద్రుంచి యమోఘవీర్యమయి దోర్బలముల్ ఘనకాంతి తేజము
త్యంచితబుద్ధిమార్గము చిరాయు వొసంగును మానిచంద్రమా — అ ౩

పోచన

ఈకవి చంద్రాభ్యుదయమను ప్రబంధమును రచియించెను ఇతఁడు వైదిక బ్రాహ్మణుఁడు ఈతనితండ్రి నృసింహసోమయాజి ఈచంద్రాభ్యుదయము అమ్మనమంత్రి కుమారుఁడగు చిన్నయామాత్యున కంకితము చేయఁబడినది ఈకవికాలమేదో తెలియరాలేదు ఇతఁడు నూఱుసంవత్సరములకంటెఁ బూర్వమునందుండినట్లు తోఁచుచున్నది ఈప్రబంధము శబ్దాలంకారములతోనిండి శ్రావ్యముగానున్నది చంద్రాభ్యుదయములోని పద్యములు రెండిందుక్రిందఁ బొందుపఱుపఁ బడుచున్నవి—

చ తిమిరపు జవ్వనంబున నతీతసతీతనువృత్తమైన చి
త్తముతమి పౌరవారవనితాజనతాజనితానురాగయై

గమున మునింగి దర్పకవికారము తోరముగా ఘటింపన
క్కొమరుమిటారిబారిపడి కుంరితవృత్తిఁ గ్రమక్రమంబునన్.—ఆ ౧

చ అన విని గుండె జల్లుమన నవ్వనితామణి యమ్మచెల్ల యీ
యన మదనాతురత్వమని యాత్మఁదలంచి తలంచి సాధ్వసం
బును వెఱఁగుం దడంబడఁగఁ బొంపిరి నిట్లను భర్తతోడ ని
య్యనువున మిమ్ముఁ బ్రోవఁగ మహాత్మ యొరుల్ మన కెవ్వ రియ్యెడన్ —ఆ ౨

కృష్ణయ్య

ఈకవి పార్వతీ పరమేశ్వర పరిణయమనెడి మూఁడాశ్వాసముల ప్రబంధమును రచియించెను ఈకవి స్మార్తబ్రాహ్మణుఁడు భారద్వాజగోత్రుఁడు, చంచయార్య పుత్రుఁడు ఈతని వాసస్థలము పినాకినీ తీరమునందలి కామలాపురము ఈతఁడుండినకాలమేదియో తెలియరాదుగాని యితఁ డేఁబది యఱువదియేండ్ల క్రిందటనుండి నట్లూహింపఁదగియున్నది ఈతని కవిత్వమునందుఁ గొన్ని వ్యాకరణ దోషములు గలవుగాని మొత్తముమీఁదఁ గవిత్వము శ్రావ్యమయి కొంతవఱకు శ్లాఘ్యముగానే యున్నది పార్వతీ పరమేశ్వర పరిణయములోని పద్యములఁ గొన్నిటి నిందుదాహరించుచున్నాను—

ఉ ఆపురిఁగాంచి నిర్జరు లహర్నిశమున్ మదిలోన నెన్నుచున్
గాపురమున్న నాకమునకంటెను మేలని చూచువేడుకన్
దాపునఁజేరిరో యనఁగఁ దత్పురసౌధ సమీపవర్తులై
గోపవిభుండులోనుగను గొల్చినరీతిగ నుందురాస్థలిన్ —ఆ ౧

ఉ ఈవిధి వచ్చువిప్రుఁగని యీశ్వరుఁ డర్ఘ్యమొసంగి యిట్లనున్
భూవినుతార్య మీధరను భూమిసురుల్ సుఖులై చరింతురా
యీవనమందుఁ బుష్పములు మేలగుకాయలు పండ్లు పత్రముల్
కావలెనన్నఁ గల్గఁగద కారణమేమిట రా విధాత్రజా —ఆ ౨

ఉ. పంచశరుండు నిట్లనుచుఁ బల్కె విరించికి సమ్మదంబుగా
మించులమించుశంకరుని మేనిరుచుల్గన నాకు శక్యమే
మంచిది యేమియైన నిఁక మద్దళముల్ గొలువంగ నేగెదన్
ఎంచనలేక నన్నిలను పత్రిలఁజూడుఁడు పోయివచ్చెదన్ —ఆ ౩

క. అమ్మాట మొసలిలేమకు। నమ్మయి తాఁకుటయు నిశ్చయంబని మదిలోఁ
గ్రమ్మెడు విరహానలమున। సమ్మోహనమూర్ఛ పరవశత్వముఁ జేయన్ ౧౯

వ. అమ్మకరవధూటి ప్రియసఖీ సంభాషణంబులఁ బెద్దయుం బ్రొద్దునకుఁ దెలివినొంది

గీ. మగఁడు చేసినట్టి నెగులునఁ గడునొచ్చి। విరహవహ్నిచేత వేఁగి వేఁగి
పొరలుచుండునంతఁ బొలఁతిపై మక్కువఁ। గొన్ని మేడిపండ్లు గొనుచువచ్చి

వ. ఆక్రకచుండట్లున్న తన ప్రాణవల్లభం జూచి యిట్లనియె ౨౧

ఉ. పంకజనేత్ర నీయొడలిభారముచూచి భయంబుపుట్టెడున్
గింకకుఁ గారణంబు పరికించి యొకించుక నాకుఁ జెప్పినన్
గొంకక తీర్తునన్న విని కోమలి నెచ్చెలి మోముచూచినన్
శంక యొకింతలే కది నిజంబుగఁ బుట్టెడు నట్టిభంగిగాన్ ౨౨

వ. ఆశింశుమారంబున కిట్లనియె ౨౩

ఉ. అక్కట నీవుపోయినది యాదిగ నీకలకంఠి రుగ్ణతం
జిక్కెనఁ జావకుండఁగ బ్రసిద్ధుఁడు సిద్ధుఁడు వచ్చి యౌషధం
బొక్కటి చెప్పిపోయె నదియుత్తమ నీ కెఱిఁగించువారమై
యిక్కమలాయతాక్షియును నేనును నీపొడఁగాన మెన్నఁడున్ ౨౪

వ. అనిన నమ్మహాగ్రాహంబు ౨౫

క. సంజీవని మొదలుగనే। నంజక కొనివత్తు నెట్టి యౌషధమైనన్
రంజకపుమాట గాదిది। కంజాతదళాయతాక్షి గ్రక్కునఁ జెపుమా ౨౬

వ. అనిన నదియిట్లనియె ౨౭

క. వానర హృదయముతోఁ దగ। నూనిన యౌషధము వెట్టనువిదకుమానున్
మేనఁగల రోగమనుచును। దానెంతయుఁ గరుణఁజెప్పి తాపసుఁ డరిగెన్ ౨౮

గీ. కానఁ గోఁతి గుండెకాయ నీవిప్పుడు। తెచ్చియిచ్చితేని తెఱవబ్రతుకు,
తేకయుండితేని నీకులభామిని। తనువువిడుచు గడియ తడవులోన ౨౯

వ. అనినఁ దద్వచనంబు లాకర్ణించి యతండట్టిద కాకయనుచుఁ గొంత దవ్వరిగి యరిగి
తనమనంబున నిట్లని వితర్కించె ౩౦

క. తరుచర హృదయము నాకుం। దరమే దొరకింపఁ గష్టదశ వచ్చెఁ గపీ
శ్వరుఁడు బలివర్ధుఁడొక్కఁడు। పురుషార్థపరుండు వానిఁ బొరిగొనఁ దగునే ౩౧

చ. అతని వధించు టెంతయు మహాదురితంబు సమస్త ధర్మ సం
తతికి నిధానమీసతి వృథా మృతిఁబొందినఁ బాప మీయెడన్

మఱిఁ దలపోయ నిద్దఱును మాన్యులె యైనను భార్యరక్ష దా
నతిశయ ధర్మమంచుఁ దగ నార్యులు చెప్పఁగ విందు నెట్లనన్ ౩౨

ఉ ఎక్కువ చెప్పఁ జూపఁగల యింట జనించు కులాంగనాళిలోఁ
జక్కఁదనంబు గల్గి గుణసంపద మించి యలౌకికస్థితిన్
నిక్కక యేమృగాక్షి పతి నిర్మలచిత్తము పట్టు భక్తిమై
నక్కమలాక్షి యెవ్వనికి నాలగు వాఁడు కృతార్థుఁ డిమ్మహిన్ ౩౩

వ కావునఁ గులకాంతను రక్షించుటయ యుత్తమ ధర్మంబు మిత్రుండైన బలివర్ధనుఁ బరిత్యజింతునని కృతనిశ్చయుండై యాశింశుమారప్రవరుం డనుమానించుచు మందగమనంబున నయ్యుదుంబరంబు చేరంజను దెంచినం జూచి మిత్రుండైన బలివర్ధనుం డతని కిట్లనియె ౩౪

గీ ఎంత వేగిర మింటికి నేగి తిప్పు । డింతలోన నె మరలిరా నెద్దికతము
మందగమనంబుతోఁ జింతనొందె దేమి । కారణం బన్న నమ్మహాగ్రాహ మనియె.

క చిరకాలమైత్రి నీయెడ । జరగంగా నింటికరుగఁ జాలక నేఁ డ
ట్టిరిగిన నచ్చటి నాయి । ల్లెరవై మదిఁదోఁచె నిలువ నెట్లగుఁ జెపుమా ౩౬

క ఉపకారవాంఛనఖ్యము । నిపుణతఁ జేయుదురు గాక నీవేమియుఁ బ్ర
త్యుపకార మపేక్షింపని । సుపురుషుఁడవు కావె యెపుడు సుస్థిరచరితా ౩౭

వ అనుటయు బలివర్ధనుం డిట్లనియె ౩౮.

గీ డాసి యుపకార మే నేమి చేసినాఁడఁ । బూని నీతోడఁ జేసిన పొందువలన
రాజ్యవిరహిత దుఃఖభారంబుఁ ద్రోచి । తాల్మినున్నాఁడ నదియు యుక్తంబు గాదె

గీ శోకశాత్రవభయములచొప్ప మాన్పు । ప్రీతివిశ్వాసగుణ హేతుభూతమైన
మిత్ర మనునక్షరద్వయ మిశ్రమైన । రత్న మేవేల్పు సృజియింపఁ బ్రబలె నొక్కొ

వ అని పలికినవిని క్రకచుం డిట్లనియె ౪౧

ఉ మిన్నటికి నిక్కనీతరువుమీఁదను నీవును నేను నీటిలో
నొంటిఁ జరింప నోపుటకు నోర్తునె వీపున మోచి నిన్ను మా
యింటికిఁ గొంచుఁ బోయెదఁ గపీశ్వర రమ్మన న్నాక్షణంబ ని
ష్కంటకబుద్ధిఁ బెల్లుతికి గక్కన వీపునవచ్చి నిల్చినన్ ౪౨

క నిలిచిన కపివరుఁ దోడ్కొని । నిలుపోపక మొసలి పలికె నేఁడీమిత్రుం
జలము గొని చంపవలసెను । కలఁడే నావంటి పాపకర్ముఁడు జగతిన్ ౪౩

క స్త్రీకార్యము బలవంతము । నాకింతటి సాధుమిత్రు వనచరు మృతుఁ గాఁ
జేకుఱఁగఁ జేయుటకతము । లోకంబున నిందకేను లోనైతిఁ గదా ౪౪.

వ. అని విచారించి మఱియును దనమనంబున ౪౫.

సీ. హేమంబు మేలుగీ డెఱుఁగంగఁ దలఁచిన మానుగా నొరసినఁ గానవచ్చుఁ
బురుషుల గుణములు పరికించిచూచిన నెంతైన నడవడి నెఱుఁగవచ్చు
లలిత గోవృషములఁ దెలియ భావించిన భారముల్ గాంచియేర్పఱుపవచ్చు
స్త్రీస్వభావంబులు దెలియుదుమన్నచో నెంత ధీయుతులకు నెఱుఁగరాదు
మాయలకు నిక్క మందుల మనికపట్టు । సకల దోషంబులకు నెల్ల జన్మభూమి
మగువగావున నిపుడు నన్నగడుచేసి । యేమిపన్నెనొ నాసతి యెఱుఁగరాదు ౪౬

వ. అని తలపోసి వెండియుఁ దనమనంబున ౪౭

గీ. ఆఁడదానికొఱకు నకట నాప్రియమిత్రు । న్వృద్ధుఁ జంప నెట్లు బుద్ధిపుట్టె
ననుచు వినఁగ నాడు నమ్మాటలాలించి । వానరుండు పలికె వానితోడ ౪౮

క. ఏమంటివి పుడు నీలో । నేమిటి కేచింత నాకు నెఱిఁగింపుమనం
గా మొసలియునిట్లను నే । నేమియుననఁ దప్పవింటి వేనేమంటిన్ ౪౯

క. అనుమాట కాత్మలోపల । ననుమానము నొంది వానరాధిపుఁ డీతం
డనుమానించుచు వగచుచు । ననుఁ గొనిపోవుటకుఁ గారణం బెయ్యదియో ౫౦

గీ. అడిగిచూచెదఁ గాకంచు నగచరుండు । కలఁకనొందిన మదితోడ జలచరేంద్ర
నాకుఁ దోఁబుట్టువైన నీనాతి కిపుడు । సేమమేయన్న నామాట చెవులుసోఁక ౫౧

ఉ. అల్లన శింశుమారవిభుఁ డాకపినాథునిఁ బల్కె మన్మనో
వల్లభ రోగపడ్డయది వైద్యు లసాధ్యమనంగ దానికే
నుల్లమునం దలంకెదఁ బ్రయోగముచెప్పినఁ దీర్చువారు లే
రెల్లెడ నీటిలోనిపని యింతియ నాపని మిత్రవత్సలా. ౫౨

వ. అనుటయు నాబలివర్ధనుం డిట్లనియె ౫౩

చ. జలములఁగాని వెల్వలికిఁ జాలనటంచు విచారమేటికన్
బలికనమందు దెత్తు ననుఁబంపు మరెన్నటి కేనుబోయి భూ
వలయము నెల్లఁ ద్రిమ్మరి దివాకరుఁ డయ్యపరాంబురాశిలో
పల దిగిపోకమున్న వడిఁబాఱి రయంబున వత్తుఁ బోయెదన్ ౫౪.

క. పొమ్మనవు పోయి మందులు । దెమ్మనవు చికిత్స చాలఁ దెలిసిన వైద్యున్
రమ్మనవు భార్య నిజమగు । సొమ్మనవు దలంక వేమిచోద్యము చెపుమా ౫౫

వ. అని నమ్మకరకులాధీశ్వరుం డిట్లనియె ౫౬

ఉ. అడిగినవాఁడఁ బండితుని నాయన చెప్పఁగ మందు నీకడం
దడవఁగఁజాల కేను బరితాపముఁబొందుచు నున్నవాఁడ ని

ప్పుడు నెఱేఁగింపకున్న నదిపోవదు నామదిలోన దుఃఖమున్
గడవఁగ నీవ కారణ మకారణబాంధవ యెన్నిభంగులన్ ౫౭

వ అనినఁ దరుచరసాధుం డిట్లనియె ౫౮

గీ మనసు గలసినచో నొకమాటయైనఁ। గపటమునఁ జెప్పకుండుట కలుషమంద్రు
ప్రాణసఖుఁడగు నాకు డాపంగనగునె। చెప్పఁదగనిదియైనను జెప్పుమనిన ౫౯

వ అమ్మాటకుఁ బుయిలోటదక్కి మొసలియిట్లనియె ౬౦

క వానరహృదయముతోఁ దగ। నూనినయౌషధముఁ దెచ్చి యుమిదకుఁబెట్టన్
మేనఁగల రోగమంతయు। మానునసుచు నొక్కవెజ్జు మగువకుఁ జెప్పెన్ ౬౧

ఉ చెప్పిన నన్నుఁ దెమ్మనియెఁ జెప్పెడిదేమి మఱెందు నేరికిం
జెప్పక నీకునుం దెలియఁజెప్పఁగఁ జాలక యాత్మ నాకు నేఁ
జెప్పఁగ నీవు నన్నడుగఁ జెప్పితిఁగాని భయంబు పుట్టఁగాఁ
జెప్పుటగాదు కార్యగతి చెప్పితి వానరయూథనాయకా ౬౨

క తనసతికి రోగమైనం। గనుఁగొని యది చక్కఁబెట్టఁగా నేరఁ డితం
డని నన్ను బంధుజనములు। మనుపీనుఁగుఁగాఁ దలంప మనుటేమిటికిన్ ౬౩

వ అని చెప్పినఁ గపీశ్వరుండు ౬౪

గీ సగముచచ్చినమేనితోఁ జకితుఁడగుచుఁ। గంపమొందుచు వృద్ధమర్కటము మూర్ఛ
మునిఁగి కన్నులుగానక మునిఁగి కొంత। వడికిఁ దెప్పిటి యాత్మ దైవంబుదూఱి ౬౫

వ తనలో నిట్లని వితర్కించె ౬౬

గీ ప్రేమ నటియించి యింటికిఁ బిలువఁ దడవ। మొసలిమాటకు నాకేల మోసగలిగె
నెంత మదిసిన నేను జితేంద్రియుండఁ। గామి నాపదఁబడితి యుక్తంబుగాదె ౬౭

వ అని మఱియును ౬౮

సీ రాగసంయుక్తుఁ డరణ్యవాసంబున బహుకాలమున్నను ఫలములేదు
నెఱయఁ బంచేంద్రియ నిగ్రహంబున నిల్లుగదలకున్నను వాని కదియఫలము
వీతరాగుండును వినయశీలుండును వివిధ ధర్మాధర్మ విదుఁడునగుచు
సత్యదయాదానశౌచంబు లెప్పుడు గలిగివర్తించు నిష్కపటవృత్తి
వాని నిలయంబు ఘనతపోవనముగాని। దండకాషాయవస్త్రికమండలువులు
ముండితయును భిక్షాటనముం జదువును। నాటకమ్ము లివి ప్రయోజనములుగావు ౬౯

వ అని తలంచి బలివర్ధనుండు దైవానుకూల్యంబున నాయుశ్శేషంబు కతంబునం దనకు
నప్పటి కొక్కయుపాయంబు తోఁచిన నాశింశుమారంబునకు నిట్లనియె ౭౦

క. ఓయన్న కల్లచేసితి। వీయర్థము మున్ను నాకు నెఱిఁగించిన నే
నాయంతరమునఁ గలిగిన। యూయౌషధ మపుడ కొంచునరు దెంతుఁగదే ౯౧

ఉ. గుండియ పుచ్చి పెట్టుకొని కొమ్మపయిం బదిలంబుచేసి నే
నుండుదు నట్టి భారమునకోర్వక యెప్పుడు నేఁడు నే నభా
గ్యుండను నీకు నక్కఱకుఁ గూర్చినసొమ్మని మున్నెఱింగి తే
కుండుటఁ జేసి యేమని ప్రియోక్తులుపల్కుదు నేమిసేయుదున్ ౯౨

వ. అయినను ద్వరితగమనంబున నయ్యుదుంబరంబు కడకుం జని యస్మదీయ హృదయంబుగొని చను దెంతమని పలికి వెండియు ౯౩

గీ. మొనసి ధర్మార్థకామముల్ మూటివలన। ఫలము లెవ్వాఁడు దా నాస పడియె నేని
వాఁడు రిక్తహస్తములఁ బోవంగఁదగదు। భూమిసురరాజకాంతల పొంతకేందు ౯౪.

క. మానుగ హృదయం బచ్చటి। ప్రానం దగిలించియుంటి మనమట మగుడం
గా నరిగి వేగనదిగొని। మానిని యున్నెడకు నిపుడ మరలఁగవలయున్ ౯౫

వ. అనిన ౯౬

క. అమ్మాటల జలచరమును। సమ్మతితో నమ్మి వృక్షచరమును గొనుచుం
గ్రమ్మఱ మున్నున్నతరువు।కొమ్మం గదియింపఁ గపియుఁగుప్పించి పడిన్ ౯౭.

గీ. అంతకంతకుఁ బొడవుగా నరిగియరిగి। వృక్షశాఖాగ్రముననున్న వృక్షచరముఁ
గాంచి చెలికాఁడరమ్ము వేగంబమనకుఁ। బోవవలెనన్న జలచరంబునకు ననియె ౯౮

గీ. పొందు చేసిచేసి పొసఁగకమతిపోయి। తిరిగివచ్చునతఁడు తిరుగఁజెడును
గార్దభంబు నక్కకఱపుల హరిఁజేరి। పోయితిరిగివచ్చి పొలిసినట్లు ౯౯

వ. అనినఁ దత్కథాక్రమంబు తెలుంగు జలచరపతియడిగినఁ దరుచరపతి యిట్లనియె.

సీ. కలఁ డుగ్రవనములోపల నొక్కమృగరాజు గోమాయు వతనికిఁగూర్చుభృత్యుఁ
డై పంపుచేయంగ నమ్మృగేంద్రుఁడు జంబుకముఁ జూచి పలికె దైన్యముదలిర్ప
ననఘ మహోదరవ్యాధి నాతనువున నొదవి యంతంతకు ముదురఁజొచ్చె
ననుగుణంబగు మందు లరసిసేవింపక యూరకుండిన మీఁద నొప్పకుండు
గార్దభము కర్ణమొక్కటి గలిగెనేని। యౌషధంబున నదిగూర్చి యారగించి
మచ్ఛరీరంబు రోగంబు మాన్పుకొందుఁ। గానఁ గొనిరమ్ము ఖరము నాకడకు వేగ ౧౦౧

చ. అనిన మహాప్రసాదమని యామృగధూర్తము పోయి రోయుచున్
జని నగరోపకంఠమునఁ జాకలవాని కృశాంగగార్దభం
బును బొడగాంచి సద్వినయపూర్వముగా మృదుభాషణంబులన్
గనికరమొప్పఁబల్కె నధికంబగు నేర్పున నాక్షణంబునన్ ౧౦౨.

క ఎలయించి తెచ్చి యిచ్చినc। బొలియింప మృగేంద్రుc డడరc బొడమిన భీతిక్
నిలువక వడిcజనిమున్నిటి। నెలవున గార్దభము పోయి నిలిచినపిదపక్ ౧౩

వ. అమ్మృగపతి గోమాయువుం గనుంగొని మనయత్నంబు విఫలంబయ్యె నింకను బ్రయత్నంబున ననుసంధింపవలయుననిన నాసృగాలం బిట్లనియె ౧౪

గీ మనుపు గార్యంబు దెలియని మూఢచిత్తుc। బొసcగ నిదిసేయుమన మోసపోవుcగాని
దృష్టముగc జూచి కపటంబు దెలిసెనేని। పూనిక్రమ్మఱ మఱిమోసపుచ్చరాదు ౧౫.

వ అయినను నాబుద్ధిబలంబునను బలుకులనేర్పునను నాగార్దభంబు మనంబునంగల భయంబుడిపి దేవర దివ్యశ్రీపాదపద్మంబులసన్నిధిం బెట్ట నవధరించెదంగాక యని క్రమ్మఱంజని గార్దభంబుcగాంచి యిట్లనియె ౧౬

మ మృగరాజుంగని కొల్చి యాయనకడక్ మేcతెల్ల నీసొమ్ముగాc
దగ భృత్యప్రకరంబులెల్ల నినుc దాత్పర్యంబునం జూడcగా
జగతిం బెద్దఱికంబు గట్టుకొన కీజాడక్ భయభ్రాంతి నొ
ప్పగునే క్రమ్మఱిపాఱ సాహసవిహీనాత్ముండు పెంపొందునే ౧౭

వ అని మఱియును ౧౮

ఉ మానుగ నంటగాని కొఱమాలిన మైలలమోపు వీపునం
బూనిధరించి తిట్టియును మొత్తియు నీరజకుండు నొంపcగా
వీనిగృహంబునందుc దగవే నడపీనుcగువై చరింప ని
చ్ఛానుగుణంబుగా నభిమతార్థము లానcగలేక యక్కటా ౧౯.

వ అనుటయు నాగార్దభం బిట్లనియె ౨౦

క నమ్మించి యేను నీవును। నిమ్ముల బ్రదుకుదమటంచు నెలయించి ననుక్
రమ్మని కొనిచని మృగపతి। సమ్ముఖమునcబెట్టి చంపcజనునే నీకుక్ ౨౧

గీ శితనఖంబులు మెఱయంగ జేగురించు। ఘనతరానన మతిభయంకరముగాcగ
నుఱుకనుంకించునట్లున్న యుగ్రహరికి। బెదరిపాఱక నిలువ నేబిరుదనయ్య ౨౨

వ అనిన నమ్మాటకు జంబుకం బిట్లనియె. ౨౩

మ మొదలం జూడనివాcడవైనకతన న్మించెన్ భయంబెంతయుక్
గదియంబోయి నమస్కరింప నతcడున్ గారుణ్యపూర్ణాంగుcడై
చెదరం బాఱcగనీక ప్రోచు నధికశ్రీయుక్తుcగా భృత్యు నీ
వదిగాన న్వెరవేది వచ్చిలివి పంచాస్యంబు పొందొప్పదే ౨౪

వ అని మఱియును ౨౫

చ వలసిన భక్ష్యభోజ్యము లవారణఁ బారణసేయవచ్చు ని
చ్చలు హరిమూలభృత్యవనజంతునికాయములోన నెక్కుడై
మెలఁగఁగవచ్చుఁ జల్లనిసమీరము వీవఁగ నిచ్చువచ్చు శ
య్యల శయనింపవచ్చును మహామహిమాఢ్యుని బంటుగా మదిన్
దలఁపనివేదకున్ బ్రతుకుదాఁ గలదే తలపోయ నెమ్మెయిన్ ౯౬.

శా నాయత్నంబు ఫలింపదయ్యె నకటా నాస్నేహభావంబునన్
బాయంజాలక కూడియుండుటకునై ప్రార్థించినట్టి కదా
ధీయుక్తుండు త్రివర్గముం బడయ నర్థింగోరఁగా నెయ్యెడన్
శ్రేయఃప్రాప్తికిఁ బెక్కువిఘ్నములగున్ జింతింప నింతేటికిన్ ౯౭.

వ అని మఱియును బ్రియాలాపంబులు పలుకు నగ్గోమాయువు మృదుమధుర భాషణం
బులకు నోటుపడి గార్దభం బిట్లనియె ౯౮.

క కందువ చుట్టమవై మది । కందంతయుఁ బాపి మీఁదఁగల భాగ్యమునా
కందించి మనుపఁదలఁచితి । కందళిత స్నేహభావ గౌరవమెసఁగన్ ౯౯

క కడుపున కందియునందని । కుడుపుల ననుదినముఁ గుదిల గుడుచుటకంటెన్
గడుదొడ్డరాజు సేవకు। నోడఁబడి యొకనిమిషమైన నుండఁగరాదే ౧౦౦

వ అని నిశ్చయంబుగాఁ బలికి గార్దభం బమ్మృగధూర్తంబు వెనుకం జనఁ గొనిపోయి
మృగేంద్రుముందటం బెట్టి యిట్లనియె ౧౦౧

క నమ్మించి తోడితెచ్చితి । నమ్మిన భృత్యుండుగాఁడు నాక యితని నీ
సొమ్ముగ నోరంగన్నుల । నిమ్ముగఁ జూడంగఁదగు మృగేంద్ర కుతేంద్రా ౧౦౨

వ అని విన్నవించి యామృగధూర్తంబు దొలంగిన మృగనాథుండు ౧౦౩

గీ ఉఱికి గార్దభంబు నుగ్రదంష్ట్రలుగల। ముఖమునం దుదగ్రనఖములందు
నొత్తిపట్టఁదడఁగయుసురుపోయినదానిఁ । జూపి జంబుకంబుఁ జూచిపలికె ౧౦౪

గీ దినముఖోచితకర్మంబు దీర్చివచ్చి । యనుభవించెద నందాఁక నరసియుండు
మనుచు సింగంబు నదికిని నరుగఁజూచి। జంబుకంబుఁ దలంచె మనంబులోన ౧౦౫

సీ దివ్యౌషధంబని తెప్పించి మృగరాజు నన్నుఁగావలి పెట్టి నదికిఁబోయె
నీమందు మృగపతి కేలపోవఁగనిత్తు గ్రక్కున నతఁడిందు రాకమున్న
భక్షించి నామేనఁబరఁగు రోగములెల్ల హరియింతుననుచు మహాభిలాష
మొదవ గార్దభ కర్ణహృదయంబులప్పుడు తోడఁబడఁదిని మూతి దుడుచుకొనుడు
నంత హరివచ్చి యాగార్దభావయవము । లెక్కడికిఁబోయె నిపుడన్న నెఱుఁగనట్లు
మూర్ఖచిత్తున కెందైన మొదలఁ గలవె । హృదయకర్ణంబు లనిచూడ కెఱుఁగకంటి

వ. కావున నీగార్దభంబునకు హృదయకర్ణంబులు లేవనిన నట్లకాఁబోలునని యా మృగేంద్రుం డూరకుండె నేను నవ్విధంబున మోసపోవ నగ్గార్దభంబుఁగాను విచ్చేయుమనిన నాశింశుమారవల్లభుండు లబ్ధనాశంబునకుఁ జింతాక్రాంతుం డగుచు సిగ్గుపడి జలమధ్యంబునకుం బోయెనని యిట్లు విష్ణుశర్మ లబ్ధనాశంబను చతుర్థతంత్రం బెఱంగించినం గుమారు లసంప్రేక్ష్యకారిత్వం బెఱిఁగింపుమనుటయు ౧౦౭.

ఉ. తెల్లదలాటరాయ సుదతీజననూత్నమనోజ మల్లికా
వల్లభ సప్తసప్తికులవర్ధన మేరునగేంద్రధీర సం
ఫుల్లసరోజనేత్ర గుణభూషణ యాహవభీమ తమ్మభూ
వల్లభుమూర్తిపుత్ర బసవక్షితిపాలక రాజశేఖరా. ౧౦౮

ఉత్సాహ. మందరాచలేంద్రధీర మనుచరిత్ర సంతతా
నంద కులపవిత్ర ధర్మనందితావనీజనా
కుందచంద్రహారహీరగురుయశఃప్రకాశ గో
విందచరణకమలయుగళవిస్ఫురన్మనోంబుజా ౧౦౯

భుజంగప్రయాతము. రమాసూనురేఖావిరాజత్స్వరూపా
యుమానాథఫాలానలోద్యత్ప్రతాపా
సమస్తావనీచక్రసంస్తూయమానా
నమద్రాజసంరక్షణాసంవిధానా ౧౧౦

గద్య. ఇది శ్రీ మైత్రావరుణగోత్రపవిత్ర బ్రహ్మనామాత్యపుత్ర సుకవిజనవిధేయ నారాయణ నామధేయ ప్రణీతంబైన పంచతంత్రంబను మహాకావ్యంబునందు లబ్ధనాశంబనునది చతుర్థాశ్వాసము.

పంచతంత్రము.

అసంప్రేక్ష్యకారిత్వము

క. శ్రీకారుణ్యకటాక్ష । స్వీకృతబుధబంధునికర జృంభితవిమతా
నీకగ్రీవాఖండన। భీకరకరవాల బసువపృథ్వీపాలా ౧

వ. అవధరింపుము సుదర్శనక్షితీశ్వరనందను లసంప్రేక్ష్యకారిత్వం బెఱింగింపు మనిన
విష్ణుశర్మ వారల కిట్లనియె ౨

చ. నిజమును గల్లయుం దెలియనేరక క్రోధమునం బ్రమత్తుఁడై
సుజనుల కెగ్గుచేసి చెఱుచుం దనమున్నిటి మైత్రి మానవుం
డజగరముక్ హరించిన మహానకులంబు వధించి బ్రాహ్మణుం
డజితమనోవ్యథం బొరలు నయ్యవివేకముఁబోల్పఁ బట్టుగన్ ౩

వ. అనుటయు నృపకుమారులు తత్కథాక్రమం బెఱింగింపుమనిన నతం డిట్లనియె. ౪

సీ. గౌడదేశంబునఁ గలదగ్రహారంబు సకలసౌఖ్యములకు జన్మభూమి
తన్నివాసంబుగ ధరణీసురాన్వయజాతుఁ డుండును దేవశర్మ యనఁగ
నాయన కులకాంత యాజ్ఞసేనియనంగ శుభలక్షణాంగి యాసుదతి తనకు
ఘనపురాకృతపుణ్యకర్మంబునను జేసి సమధికంబైన గర్భముధరింప
నధిక సంతోషచిత్తుఁడై యతివఁజూచి। నాతి నీగర్భముననున్న నందనుండు
మన కులంబెల్ల నుద్ధరింపంగ నోపు। భాగ్యవంతుఁడౌనన దనభర్తఁ జూచి ౫

వ. యాజ్ఞసేని యిట్లనియె నాథా నీమనోరథ సహస్రంబు లేమియుఁ గొఱగావు వీయస్థి
రంపు సంసారంబునకుఁ గడ్డకట్టిన కార్యంబు తుదముట్ట నేరదని పెద్దలచే వినంబడు
వినుమని యిట్లనియె ౬

గీ. మహి ననాగతకార్యంబు మదిఁదలంచి। కోరునాతఁడు దుఃఖసంకులత నొందుఁ
బెక్కువిధములఁ జింతింప బెండువడుట। సహజమది సోమశర్మునిజనకునట్లు ౭

వ. అనినఁ దత్కథాక్రమంబు విప్రుండు తనభార్య నడిగిన నావనితాశిరోతిలకం
బిట్లనియె ౮

సీ. పరఁగ విద్యాభ్యాసపరుఁ డొక్కభూసురుం డనువుగా మహాశయంబున భుజించి
చనుదేర నొండొక సదనంబు విప్రుండు పెతరులకై పేలపిండి యిడినఁ
గైకొని తానొక్క ఘటము సంపాదించి పొందుగా నాసక్తు వందుఁ బోసి
చేతికందెడునట్టి చేరువ నాకుంభ మెలమితోఁ బ్రీతుఁడై యచటఁబెట్టి
సమధురోత్కృష్ట భోజనోత్సవముకతన । నతఁడు సుఖసుప్తినొందెడు నవసరమున
నంతకంతకు దట్టమై యలముఁబడిన। గురుమనోరథమంతయుఁ గోరుచుండి ౯

వ. ఆనైష్ఠికుండు తనలో నిట్లని తలపోయం దొడంగె ౧౦

చ. కఱి వరుదెంచినన్ ఘటముగర్భమునంగల సక్తువంతయున్
దఱుఁగక యమ్మిమేఁకఁగొన దానికిఁ బిల్లలు రెండుగల్గు న
మ్మఱికలు రెంటికింగలుగు మానుగదూడలు నాల్గు వాని కి
ట్లిఱిముఱి నెన్న నెన్మిదిఁ బదాఱును ముప్పదిరెండుఁ బుట్టఁగన్ ౧౧

వ. ఇవ్విధంబునం గ్రమక్రమ వృద్ధింబొందిన ఛాగంబులు కాలాంతరంబున శతసహస్ర
సంఘంబులగుటయు వానినమ్మి గోధనంబులు సంపాదింప నవియును బ్రతిసంవత్సరం
బును వత్సంబులనిడ ననేక సంవత్సరంబులకు నసంఖ్యాతగోధనంబు లగుటయు
వానియందు ౧౨

సీ. కోడెలన్నింటిని గూడంగఁ దోలించి మేదింపదుక్కికి మెతకలైన
ప్రుచ్చుగిత్తలఁ బట్టి ముకుద్రాళ్ళు గుట్టించి గంతగోనెకు వాని సంతపఱిచి
బేహార మాడింపఁ బెరిఁగిన ధనమునఁ గమ్మతంబులు వెట్టఁగా ధరిత్రి
నమరిన ధాన్యంబు లమ్మించి ధనములు గోటులసంఖ్యలై కొలఁదిమీఱ
రాజుచేత మహాగ్రహారములు వడసి। గుళ్ళుఁ జెఱువులు వనములు గోపురములు
సౌధములు మల్లెసాలలుఁ జప్పరములు। నంతిపురములు లోనుగా నమరఁజేసి ౧౩

సీ. గజనికేతనములు గట్టించి యన్నిట భద్ర దంతావళప్రతతి నుంచి
వాజిశాలలుగట్టి వరరూపజవసత్వసంపన్న వర్ణితాశ్వములఁ గట్టి
పరశుపట్టసగదా ప్రాసతోమరకుంత కోదండహస్తులఁ గూడ నేలి
భేరీ మృదంగ గంభీర రావంబులు కలయంగ ముందటఁ జెలఁగుచుండ
రత్నభూషణాలంకృత రమ్యగాత్రు। ననుదినంబును వాహ్యాళి కరుగునన్నుఁ
జూచి బంధుజనంబులు చోద్యపడుచు। నెలమిఁ దమకన్నియల నాకు నీఁదలంప

క. కులమును రూపును గుణముగు। గల కోమలిఁ బెండ్లియాడి కాయజకేళిం
జెలఁగంగఁ బెద్దకాలము। జలజాక్షికిఁ జనుచునుండ సంతతిలేమిన్ ౧౪

గి పెక్కునోములు నోమంగ భీతహరిణ। నేత్ర గర్భంబు ధరియించి పుత్రుఁగాంచ
వాఁడు నత్యంత సుకుమారవైభవమునఁ। బేరు సోమశర్మ యనంగఁ బెరుఁగుచుండ

గీ కనక సూత్రంబుతో మొలగంట లమర। జోకనలికంబుపై రావిరేక లమరఁ
జరణయుగమున నందియల్ మొరయుచుండ।నంతటంతటఁగూర్చుండియాడునపుడు

ఎ పని తమకంబునన్ గృహిణి బాలకు నెత్తక యుండు దెట్లు నీ
వని భృకుటీవికారవదనాంబుజుఁడై వసుధామరుండు తాఁ
దన కరమొప్పఁజాఁచి ఘనదండము గైకొని వ్రేయఁ బిండి పె
ట్టిన కలశంబు భగ్నమగుడుం దెలివొంది యనంతరంబునన్ ౧౮

క తలయుం జీరయు నొడలును। దలతేలఁగాఁబడ్డ పిండి దిక్కులు గప్పన్
బలపలని వేడ్కతోడుత। వెలవెలనై బ్రాహ్మణుండు విస్మితుఁ డయ్యెన్ ౧౯

వ విస్మితుండై మనోరాజ్యంబు మిథ్యయగుటకుం జింతాక్రాంతంబగు నంతఃకరణంబుతో నెగ్గువడి యూరకుండెంగావున నీవును నమ్మహీసురునట్లు యనాగతమఱిందలంపం దగదన్న కొన్నిదివసంబులకుం బరిపూర్ణంబయిన గర్భంబున నాతన్వికి శుభలక్షణాలంకృతుండైన నందనుండు పుట్టిన సాంద్రానందంబునం బొదలుచున్న సమయంబున ౨౦

గీ పుణ్యదివసంబువచ్చినఁ బొలఁతివేడ్క। నర్భకుని నాత్మనాథున కప్పగించి
విప్రకన్యాసమేతయై వెడలి నదికిఁ। బావనస్నాన మొనరింపఁ బోవునంత ౨౧

ఉ ఆనగరంబుభూపతిగృహంబునఁ బుణ్యదినంబు వచ్చినన్
దానముఁ గైకొనం దలఁచి తక్కిన విప్రులు పాఱుచుండఁగాఁ
దా నదిచూచి బ్రాహ్మణుఁడుతద్దయు శోకమునొంది యాత్మలో
మానిని నేలపంపితిఁ గుమారుని రక్షకు నెవ్వరిత్తఱిన్ ౨౨

వ అని మఱియు నమ్మహీసురవరుండు తనమనంబున ౨౩

ఉ ఎన్నఁడువచ్చుఁ బుణ్యతిథి యెన్నఁడు దానముచేయు భూవరుం
డెన్నఁ డకించనత్వమును నేఁ బెడఁబాసి సమస్తవస్తు సం
పన్న నికేతనుండనగు భాగ్యముగల్గునో యంచుఁ గోర్కిమై
నున్నయెడన్ ధనాగమము నొందుటకుం దఱితప్పెఁ గట్టాకో ౨౪

ఉ అక్కఱలెల్లఁ దీఱవు నృపాగ్రణికిం బొడసూపకున్న నా
కిక్కడ వెన్నపాపనికి నెవ్వరుకాపిఁక వేళదప్పెఁ బో
నక్కడ నేప్రయోజనములబ్బు మనంబున మానవుండు దా
నొక్కటి చింతసేయ విధియొక్కఁడు వేఱతలంచు నక్కటా ౨౫

గీ అనుచుఁ గదలిపోవు నటపోయి క్రమ్మఱ। మగిడివచ్చి బాలు మొగముచూచు
సుదతివచ్చుతెరువు చూచు దిక్కులుచూచు। నిక్కిచూచు గోడలెక్కిచూచు ౨౬

వ ఇవ్విధంబున నాందోళించు డెందంబు కొందలంబంద నందందు సందడింబొందుచుఁ బొందువడి డిందుపడుచుకొని పుత్రసమానంబుగా మునుమున్న పెంచిన నకులంబు నాలోకించి దాని బంధించిన సూత్రంబు విడిచి కొనివచ్చి కుమారుని చుట్టునుం ద్రిప్పి సంజ్ఞగా నెఱింగించి తలవాకటం బదిలంబుగా నిలిపి పుత్రసంరక్షణంబు నీకుం గర్తవ్యంబని పలికి బ్రాహ్మణుండు చనినం దదనంతరంబ ౨౭

సీ. నకులంబు చూడంగ నొకకృష్ణసర్పంబు వడిగొని మూషిక ద్వార వీథ
గాఁ జొచ్చి బాలునిఁ గవియునంతట ముంగి యుదరి నాగముమీఁద నొడిసిపట్టి
కంఠంబు గ్రక్కున ఖండించి మేనెల్ల శతఖండములుచేసి చంపి వైచి
నవరక్తధార లాననమున జొత్తిల్లి శోభిల్ల మున్నున్నచోన నిలువ
దానయుండె నపుడు ధరణీసురుఁడు లన। పట్టెఁ దలఁచుకొనుచుఁ బాఱుతెంచి
శిరమునోరు రక్తపరిషిక్తముగఁ దన। ముంగిటఁ దనుఁగన్న ముంగిఁజూచి. ౨౮

క ఈనోరు రక్త మూరక। కానేరదు శిశువుఁజంపెఁగా దుర్జాతం
బైన పురుషం ము నుగ్రత। దానిం జావంగనడిచెఁ దత్క్షణమాత్రన్ ౨౯

వ అడిచి యమ్మహీదేవుం డభ్యంతరమందిరంబునకుం జని శతఖండీకృత కృష్ణసర్పంబును జెలంగియాడుచున్న తనకుమారుం గనుంగొని నకుల మరణంబునకుఁ బరితప్తాంతఃకరణుండగుచు నుదరతాడనంబు చేసికొనియు శిరంబువగుల మోఁదుకొనియు ధరణిం బడి పొరలుచు మొఱలువెట్టుచు ననేకకాలంబునంబట్టి పట్టివలెఁ బెంచిన నకులంబుం బరామర్శింపక వధించినపాపం బెమిటంబాయునని మఱియు ననేక ప్రకారంబులఁ బ్రలాపించు సమయంబున భార్య చనుదంచి యిది యేమినిమిత్తంబని యడిగిన నతండు తద్వృత్తాంతంబంతయుం జెప్పిన నమ్మగువ యతని కిట్లనియె 30

క పదిలమ్ముగ వినకచూడక। మొదలఁ బరామర్శచేసి మొనయక పరుసం
బొదవించు నెవ్వఁ డాతం। డదయత క్షౌరకుఁడువోలె నాపదఁబొందున్ ౩౧.

వ అనిన నవ్విధం బెఱింగింపుమని యావిప్రుండు భార్యనడిగిన నమ్మానినీతిలకం బిట్లనియె ౩౨.

చ కలఁ డొకపట్టణంబునను గ్రామణి వైశ్యకుమారుఁ డెల్లవా
రలుఁ గొనియాడునట్టి వివరంబుగలం డతిధార్మికుండు పె
ద్దలయిన తల్లిదండ్రులును దత్పరివారము రోగబాధలన్
బొలిసిన దాదిచేఁ బెఱిఁగి పూర్వవయఃపరిపాకశాలియై ౩౩

గీ. ఉండిసెట్టిబిడ్డఁ డొకఁడు తనదాదిఁ । జేరఁబిలిచి నాకుఁజెప్పు మఱవ
యయ్య చేర్చినట్టి యర్థ మెక్కడఁబోయెఁ । దెలిసి లేమినెట్లుతిరుగువాఁడ ౩౬

సీ. తలమాసినపుడును దైలమించుకలేక ముదమునఁ గోకయు మొలకులేక
కడుపార నన్నంబు కుడువ నెన్నఁడులేక మనసైన నొకపోకతినఁగలేక
కమ్మపువ్వులపూఁత కలలోపలనులేక పేర్మికతంబునఁ బెండ్లిలేక
ప్రియబంధుజనులకుఁ బెట్ట నేమియులేక దీవించు నర్థులఁ బ్రోవలేక
యేలయున్నాఁడ నీదేహమేల నాకు । విడుతు నీప్రొద్దు కాదేని విపినభూమి
చొచ్చి మునివృత్తిఁ దపము భాసురముగాఁగఁ జేసి పుణ్యలోకంబులు చేరుఁవాఁడ.

వ. అనినం గన్నీరొలుక నయ్యుపమాతి యిట్లనియె ౩౭

క. నాకన్నతండ్రి నీకీ । శోకంబేమిటికి నేనుజూడఁగ భాగ్య
శ్రీకలిమి మెఱయుచుండెదు । లోకంబులువొగడ బంధులోకములోసన్ ౩౮

గీ. వెలయ నీవుజనించినవేళఁ దొల్లి । దివ్యయోగీంద్రు నడిగినఁ దేటపఱిచె
నిన్నిసంవత్సరంబుల నిట్టిమాస । మిట్టిదినమున శ్రీకాంత యితనిఁజేరు. ౩౯.

వ. అని యతండిట్లు చెప్పె నదియాదిగ నేను సంవత్సర మాస దినంబు లెన్నికొనుచుండుదు నదియును నెల్లింటికిం బరిపూర్ణంబగుచు వచ్చెఁ దప్పదని యవ్వైశ్యకుమారు నూఱడంబలికి మజ్జనభోజనాదుల నతనిఁ బరితుష్టుం జేసి మృదుతల్పంబున నునిచిన నారాత్రి నిద్రించె నక్కుమారుండును దీర్ఘనిశ్వాసవ్యాకులమానసుం డగుచుఁ దృతీయయామంబున నిద్రాముద్రితలోచనుండయ్యెఁ జతుర్థయామావసానంబున

ఉ. బద్ధగజాజినాంబరము బాలశశాంకకళావతంసస
న్నద్ధజటాభరంబు కరుణారసపూర్ణవిలోకనంబునన్
శుద్ధపటీరహీరరుచిశోభితవర్ణమునైన మూర్తితో
సిద్ధవరేణ్యుఁ డొక్కరుఁడు చెచ్చెర నాతనిఁజేరి యిట్లనెన్ ౪౦.

శా. ఓరీ వైశ్యకుమార సాహసమహోద్యోగంబునన్ జావఁగాఁ
గోరం గారణమేమి యేఁ గలుగ నీకుం జింతయింతేల న
న్నారాధించితి పూర్వజన్మమున నయ్యత్నంబునన్ సంపదల్
చేరం బ్రాప్తము నేఁటరేపటను నిశ్చింతుండవై యుండుమీ ౪౧.

క. కలయనిచూడకుమీ నా । పలుకంతయు నిక్కువంబు భావించిమదిన్
దలపోసి యేనుజెప్పిన, తెలివిందగ నాచరింపు ధీయుక్తుఁడవై ౪౨

వ. అవ్విధంబెట్టిదనిన

సీ. అరుణోదయంబున హరిహరస్మరణంబు చేయుము మేల్కాంచి చిత్తమలరఁ
దలదువ్వి ముడిచి వస్త్రము పొంగుగాఁగట్టి చెనసి యాచమనంబుచేసివచ్చి
సుస్నానమొనరించి సురభూసురార్చనాయత్తచిత్తుం డెట్లు యట్లయుండు
తఱివచ్చి భిక్షుకత్రయము నీముందటఁ బొడమినఁ గని వారిఁబూజచేసి
లగుడమున మస్తకంబులు పగులనడువఁ। దాఁకుపడునట్టి భిక్షుకత్రయము చూడఁ
దత్క్షణంబున ఘననిధిత్రయమునగుచుఁ। గోటి సంఖ్యలమాడల కుప్పలగును ౪౪

వ. ఇవ్విధంబున సంప్రాప్తంబయిన ధనంబువలన ౪౫

సీ. దేవతాగృహములు దృఢముగాఁ గట్టించి ఘనతటాకంబులు కలుగఁజేసి
వనములు పెట్టించి వడుగులఁ బెండ్లిండ్లు భూదేవసమితికిఁ బొందుపఱిచి
కీర్తికి నెలవైన కృతులకుఁగర్తవై నెలకొన నంతంత నిధులునిలిపి
యధిపతిచేఁగొని యగ్రహారములిచ్చి మఱియుఁ బొందైన ధర్మములుచేసి
యాశ్రితుల బంధుజనముల నరసిమనిచి। పుత్రపౌత్రాభివృద్ధితోఁ బొగడుపడఁగ
లాలితంబుగఁ బెద్దకాలంబు బ్రతుకు। మనుచు సిద్ధుండు కానరా కరుగుటయును

వ. అప్పుడా వైశ్యకుమారుండు తనదాదింబిలిచి యిట్లనియె నేఁ డరుణోదయానంతరంబ మనగృహం బలంకరించి శుచిస్నానంబుచేయించి గృహదేవతలం బూజింపు ముదయవేళకు నెద్దియేనియు శుభప్రాప్తికిఁ గారణంబుగలదు పొమ్మనిన నమ్ముదుసలి దాదియు నట్లుచేసిన యనంతరంబ. ౪౬.

సీ. పాకశాసనపురప్రాసాదశిఖరాగ్రగురుతరసౌవర్ణకుంభమనఁగఁ
బూర్వదిశాంగనాస్ఫురితఫాలస్థలీదీపితసిందూరతిలకమనఁగ
బహుళవీచీస్ఫురత్ప్రాగ్దిశాంభోరాశికూలప్రవాళనికుంజమనఁగ
నమరాధిపతిసతీహస్తాబ్జవిన్యస్తమోహనమాణిక్యముకురమనఁగ
నరుణకిరణుండు పొడచూపె నఖిలజనక। రాబ్జములతోడఁ గుముదవనాలిమొగుడ
జారచోరుల చిత్తంబు జల్లనంగఁ। జక్రవాకంబు లానందజలధిఁదేల ౪౭

ఇవ్విధంబున సూర్యోదయంబగుటయుఁ గనుంగొని యవ్వైశ్యకుమారుండు తన దాదిం బిలిచి యిట్లనియె ౪౯.

క. క్షౌరాభ్యంగస్నానము। లారంగ నవశ్యమగుట నతిశీఘ్రగతిన్
జేరంగఁ బిలువు నాపితు। నీరసు నటకలియుఁ గాచి నీవు లతాంగీ ౫౦.

వ. అనిన నాయమ విదగ్ధక్షౌరకుం బిలిచి తెల్పిన వాఁడును దంతధావనపదనఖధావనాది క్షౌరకర్మంబులు తనకు నత్యంత సమీచీనంబుగాఁజేసినం బ్రియంబంది యవ్వైశ్యుం డతనికట్లనియె నీ వింతకుమున్ను నావలన నెన్నఁడునుం బ్రయోజనం బెఱుంగవు

నేఁడించుక తడవు మద్గృహంబున నిలువుమని నిలిపి తైలాభ్యంగనస్నానం బాచరించి ధౌతపరిధాన శోభితుండై మహాదేవు నర్చించి గృహదేవతలం బూజించి విశుద్ధాత్ముండయియుండ నంత విధిప్రేరితంబైన క్షపణకత్రయం బా వైశ్య కుమారుని ముందఱం బొడచూపి నిలిచిన నతండు వారలం బూజించి తదీప్సితాహారంబులఁ దృప్తులం జేసి లగుడ ఘాతంబుల నమ్మువ్వురం బ్రహరించిన వారు సంపూర్ణ నిధి త్రయం బగుటయుఁ దద్ధనంబుఁ దనగృహంబున నిండించుకొని సుఖంబుండి నాపితునకు విశ్వాస సంరక్షణార్థంబుగా సువర్ణ నిష్కశతంబొసంగి నిగూఢంబుగా ననిపిన ౫౧

క. కొనిపోయి నిష్కశతమును । తనకాంతకు డాఁపనిచ్చి తద్వృత్తాంతం
బెనయంగఁ దెలిపి మంగలి । మనమునఁ దలపోసి వైశ్యమతముం జేయన్ ౫౨

వ తన భార్య కిట్లనియె ౫౩

క పరదేసులైనజోగుల । తిరిపంబున నడఁచి ధనములిప్పలఁ బడసెన్
వెరవెఱిఁగి సెట్టిబిడ్డఁడు । తరుణీ నే నొద్దనుండి తప్పక కంటిన్ ౫౪

వ అని క్షౌరకుండు క్షౌరాభ్యంగనస్నానధౌతపరిధానాదికర్మంబు లా వైశ్య కుమారు నట్ల తానును నాచరించి వేల్పుల వలగొని భిక్షుకాగమనంబును గోరుచుండు నంత నప్పురంబునఁ గాపురంబున్న వృద్ధ జంగమయ్య యొక్కరుండు క్షౌరకునిగృహ ద్వారంబుచొచ్చి లోపలికిం జని ధర్మమే సంచితార్థంబని పేరెలుంగున భిక్షం బడుగుటయుఁ గనుంగొని నాపితుం డాభిక్షున కిట్లనియె ౫౫

గీ నీవుగాకయుండ నెరయంగ నిరువురఁ । దొడికివచ్చితేని నొడికమైన
భంగి మువ్వురకును భైక్షంబు పెట్టెదఁ । గూర్చి తెమ్ము మ్రొక్కు తీర్చుకొనఁగ

వ అనినం బ్రమోదంబునొంది యాభిక్షుకుండు మఱియును నిరువురం దోడ్కొని వారుం దానును జనుదెంచి నిలిచినం జూచి క్షౌరకుండు ౫౭.

గీ. మెచ్చులొదవంగ నర్చనలిచ్చి వారి । కచ్చువచ్చిన భోజనంబిడుచునుండి
త్వరితముగఁ దాటి వాకిటి తలుపువైచి । శీఘ్రగతిముట్టి లగుడంబు చేతఁబట్టి. ౫౮

క పొడవుగల జంగమయ్యను । బెడతల లగుడంబుచేత బెట్టడువ మహిన్
బడినఁగని పాఱు నిరువురఁబడి తప్పక మొఱలు పెట్టఁ బరువడి నడఁచెన్ ౫౯

క అప్పుడు మొత్తోయనుచుం । దప్పక మువ్వురును గూయఁ దలవరులు వడిన్
దప్పగొని మదురుగోడలు । కుప్పించి యదల్చి వెఱవకుఁడు మీరనుచున్ ౬౦

వ ఆభిక్షుకత్రయంబును మోపించుకొని నాపితుం బెడకేలుగట్టి కొనివచ్చి భూవరు సమ్ముఖంబునం బెట్టిన నతండు నాక్షౌరకునిం జంపించి తద్గృహంబు సర్వంబునం

బాలిఁగొనియెం గావున నీవున ట్లవిచారమూఢుండవని పలికి వెండియు ౬౧

క. నెఱయంగఁ బలుక నేరని । యెఱుకయు నాచారహీను నిలుపడియును నీ
వెఱుఁగుము నిరర్థకంబని । యతిమతి భస్మమున నిడిన యాహుతిఁ బోలెన్ ౬౨

వ. అని మఱియుం దన పురుషు నుద్దేశించి ౬౩

చ. తనమతి వేగిరించి నెఱిదప్పఁగఁ గర్జము సేయరాదు చే
సిన యవివేకి నాపదలు చెందుట సిద్ధము నీతికోవిదుం
డనయము సద్విచారమతియై యొనరించిన యట్టికృత్యముల్
పనుపడి భవ్యసంపదలఁ బాయకొనర్చు ధరామరేశ్వరా ౬౪

వ. అనియిట్లు తనభార్య చెప్పినవివేకవచనంబులకుఁ బ్రమోదంబును నవిచారమూర్ఖత్వంబునం దాను జేసిన నకులవ్యాపారంబునకుఁ బరితాపంబును నైన చిత్తంబుతో సర్వమ్మును దైవాధీనంబుగాక యని పలికి యమ్మహీదేవుండు దననందను నుపలాలనంబు చేయుచుఁ దనభార్యయుం దానును జిరతర జీవనస్థితిం బ్రవర్తిల్లిరని చెప్పి సుదర్శన క్షితీశ్వర నందనులకు విష్ణుశర్మ యిట్లనియె ౬౫

చ. కదిసి పఠింప లోకహితకార్యములెల్లను దోఁచు మూఢులై
చదువని వారికిం దెలివి చాలనొనర్పదు నీతిసంపదా
స్పదమగు నీప్రబంధము విశాలగుణోన్నతి నెల్లనాఁడు న
భ్యుదయముఁ జేయు భక్తివినుచుండినఁ బారము చేయుచుండినన్ ౬౬

క. ధర్మార్థకామసాధన । కర్మములకుఁ దగినయట్టి కథలన్నియు మీ
కర్మిలిమై వినిపించితి । నిర్మల దృఢచిత్తులగుచు నెగడుఁడు మీరల్ ౬౭

వ. అనిన విష్ణుశర్మకుం గుమారు లిట్లనిరి ౬౮

చ. విమలగుణోన్నతా పరుసవేది యొకించుక సోఁకినట్టి లో
హములును శుద్ధకాంచనమయత్వమును గనునట్టిభంగి ను
త్తమభవదీయవాగమృతధారల నాత్మలు నిర్మలంబులై
యమర వివేకసంపదకు నర్హులమైతిమి మీకతంబునన్ ౬౯

వ. అని యతనికిం బ్రణామంబులు చేసి మఱియు నక్కుమారులు నృప నీతిశాస్త్రంబులు చదువుచున్న యనంతరంబ సుదర్శన క్షితీశ్వరుండు విష్ణుశర్మ రావించి యనఘా మావలనం గుమారు లత్యంత ప్రజ్ఞా ధురంధరులై బ్రతికి రిటమీఁద నాయుధాభ్యాసంబు చేయింపఁ గాలంబు గావునఁ జదువు చాలింపుమని యమ్మహీదేవు నగణ్య గోహిరణ్యాది దానంబుల నధిక సంతుష్టుం జేసి బహుమానంబుగా నను పుటయును ౭౦

శా. బాలాహృత్సరసీమరాళ పరిఘాభవ్యోన్నతోద్యద్భుజా
లీలారూపజయంత పద్మపదనాళీనూత్నకందర్ప నా
రీలావణ్యధనాధిపాత్మజ కుమారీపూర్ణరాకాశశీ
భూలోకప్రమదారమాధిప సితాంభోజాతపత్రేక్షణా ౭౧.

లయగ్రాహి. కింకరజనాంబురుహపంకరుహమిత్రరిపుపంకరుహరాజిహరిణాంకనిభమూర్తీ
శంకరమనోజ్ఞకరకంకణవచోవిభవ వేంకటగిరీశకరుణాంకురితభాగ్యా
సంకులమణీనిచయసంకలితహేమసదలంకరణదేహ మకరాంకురకరాసీ
కుంకుమహిమాంబుశశిసంకుమదసంకరవిశంకటపటీరయుతపంకిలశరీరా * ౭౨

భుజంగప్రయాతము. దిగంతప్రమేయప్రదీప్తోరుకీర్తీ
ధగన్మేరుధైర్యా సదాదానమూర్తీ
యగణ్యోరుభర్మాద్యలంకారభారా
దృగంతానుకూలప్రతిక్ష్మాపవీరా

గద్య. ఇది శ్రీ మైత్రావరుణగోత్రపవిత్ర బ్రహ్మనామాత్యపుత్త్ర సుకవి.
విధేయ నారాయణ నామధేయ ప్రణీతంబైన పంచతంత్రంబను
మహాప్రబంధంబునం దసంప్రేక్ష్యకారిత్వం బనునది పంచ
తంత్రంబునందు సర్వంబును బంచమాశ్వాసము

* ఈపద్య మొక్క ప్రతిలోమాత్రమున్నది ఇది ప్రక్షిప్తమని తోఁచుచున్నది